బెంగాల్ ల్యాంప్స్
ఫ్లోరసెంటు ట్యూబులు
జి. ఏ. పరశురామ్ & కో.
హైదరాబాద్. A.P.

ఉదయం

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

విజయవాడ
శనివారం
23—12—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 298
పుటలు : 4
వెల : 25 పైసలు

ఆరోగ్యకరమైన వ్యక్తులకు
అయిదు నిముషాలు
స్వాదన శుక్రసంజీవిని
మిక్సింగ్ తప్పనిసరి
భోజనానికి ముందు
కాఫీ లేదా టీ బదులు
కాఫీ
రెస్టారెంట్లలో
లభ్యం

వెనుకబడిన ప్రాంతాలలో రైలు మార్గాల నిర్మాణానికి నిధులు: ప్రణాళికాసంఘానికి, రాష్ట్ర ప్రభుత్వాలకు రైల్వేశాఖ విజ్ఞప్తి

అంబాలా, (హిమాచల్ ప్రదేశ్)— డిసెంబర్ 22 వివిధ రాష్ట్రాలలో వెనుకబడిన ప్రాంతాలలోనూ, ఎర్రత ప్రాంతాలలోనూ కొత్తరైలు మార్గాలను నిర్మించటానికి నిధుల కోసరం ప్రణాళికా సంఘానికి, రాష్ట్ర ప్రభుత్వాలకు రైల్వే శాఖ అభ్యర్థనల పంపింది

అయిదవ ప్రణాళికలో రైల్వే శాఖకు కొత్త మార్గాల నిర్మాణానికై కేటాయించిన 100 కోట్ల రూపాయల మొత్తం ప్రాధాన్య రంగాలకు అవసరమైన రవాణా సౌకర్యాలను కలుగ జేయటానికి కూడా సరిపోదని రైల్వే మంత్రి శ్రీ మిశ్రా గారు అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో నంగల్—తల్వారా బ్రాడ్‌గేజ్ రైలు మార్గాని శ్రీ మిశ్రా ప్రారంభోత్సవం చేస్తూ దేశంలో వెనుకబడిన ప్రాంతాలలో రైలుమార్గాల నిర్మాణానికై 225 కోట్ల రూపాయలను మంజూరు చేయాలని ప్రణాళికా సంఘాన్ని కోరినట్లు తెలిపారు.

పర్వత ప్రాంతాల అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వాలకు కేటాయించిన మొత్తం 500 కోట్లనుండి తమకు నిధులను కేటాయించాలని రైల్వేశాఖ నిధి రాష్ట్రప్రభుత్వాలనుకోరింది. రాష్ట్రాలగుండా వెళ్లే రైలుమార్గాల నిర్మాణం ఖర్చులో సగం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరించాలని రైల్వేశాఖ కోరిందని ఆయన వివరించారు.

ఈ సంవత్సరం మేనెలలో జరిగిన రైల్వే ఉద్యోగుల సమ్మె వలన రైల్వేశాఖకు వచ్చిన నష్టాన్ని భర్తీ చేసే కృషిలో సఫలం కాబోతున్నట్లు, మంత్రి అన్నారు. ఈ సంవత్సరం 19.7 కోట్ల టన్నుల సరుకులను రవాణా చేయాలన్న లక్ష్యాన్ని కూడా రైల్వేశాఖ సాధించగలదని శ్రీ మిశ్రా తమ ప్రసంగంలో అన్నారు.

రైల్వేల అభివృద్ధికి కృషి

న్యూఢిల్లీ, డిసెంబరు 22: రైలుపెట్టెల పరిస్థితిని, రైలు ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపర్చటానికి రైల్వే శాఖ గట్టిగా కృషి చేస్తున్నదని రైల్వే సహాయమంత్రి శ్రీ కురేషి నేడు ఉత్తర, దక్షిణ, మధ్య, దక్షిణ మధ్య, ఆగ్నేయ, ఈశాన్య, పశ్చిమ రైల్వేల వలకో సంఘానికి అధ్యక్షత వహిస్తూ తెలియజేశారు.

రైల్వే శాఖ కృషి ఫలితంగా ఒక్క తూర్పు మండలంలో తప్ప మిగిలిన ప్రాంతాలలో రైలు పెట్టెల పరిస్థితి మెరుగు పడిందని సహాయమంత్రి తెలిపారు. రైళ్ళ పై, స్టేషన్ల పై ఉన్నతాధికారులు హటాత్తుగా తనిఖీ చేసే పద్ధతి యిప్పుడు అమలు జరుగుతోందని ఆయన తెలిపారు.

రైళ్ళను నిర్ణీత సమయాలకు నడిపేందుకు యిటీవల ప్రారంభించిన ఉద్యమంలో భాగంగా ముఖ్య రైళ్ల నడవడి గురించి కొందరు ఉన్నతాధికారులు స్వయంగా గమనిస్తూ వుండాలని ఆదేశించినట్లు ఆయన అన్నారు.

ఆర్థిక కష్టస్థితి కారణంగా కొత్త రైలు మార్గాల నిర్మాణం చేపట్టడం కష్టమే అయినప్పటికీ యిదివరకే ప్రారంభించిన పనులను పూర్తి చేయటం జరుగుతుందని ఆయన హామీ యిచ్చారు. బొగ్గు పరిస్థితి మెరుగు పడినందున 1973 నవంబర్‌లో రద్దు అయిన రైళ్ళలో కొన్నింటిని అప్పుడే నడపటం ప్రారంభించారని, త్వరలో మరి కొన్నింటిని నడుపగలరనీ శ్రీ కురేషి అన్నారు.

రైలు మార్గాలపై ఎంతెలను నిర్మించటంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ రైల్వేశాఖ వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు యిచ్చిన 14 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు కానలసి వున్నదని తెలిపారు.

జి. టి. వేగం హెచ్చింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 22: మద్రాసు—ఢిల్లీల మధ్య నడిచే గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ జనవరి 26 నుంచి ఇంకా ఎక్కువ వేగంతో ప్రయాణం చేస్తుంది. దీనివల్ల మొత్తం మీద ప్రయాణ కాలం రెండు గంటలు తగ్గుతుంది. రైల్వే శాఖసహాయ మంత్రి శ్రీ ఖురేషి నేడిక్కడ ఎం.పి. ల సమావేశంలో ఈ విషయాన్ని తెలియజేశారు.



ఎన్నికలకు పోటీలు: జనసంఘ్ వ్యూహం

హిస్సార్, డిసంబరు 22 : సార్వత్రిక ఎన్నికలు హటాత్తుగా జరిగితే, ప్రతి నియోజకవర్గంలోనూ కాంగ్రెసు అభ్యర్థులతో ముఖాముఖి పోటీ చేయడానికి అనువుగా అన్ని ప్రతిపక్షాలతోను ఎన్నికలఒప్పందాలకుజనసంఘ్ సిద్ధంగా వుందని దాని నాయకుడు శ్రీ ఎ. బి. వాజిపాయ్ ఇక్కడ స్పష్టం చేశారు.

హర్యానా జనసంఘవార్షిక సభలో ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ పూర్తి విప్లవాన్ని కోరుతున్న అన్ని పార్టీలు, సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నిర్వహిస్తున్న ఉద్యమాన్ని బలపరుస్తూన్నవారు, వచ్చే ఎన్నికల పోరాటానికి చేతులుకలపాలన్నారు. ఒకే ఎన్నికల గుర్తుకింద వారు పోటీ చేయాలన్నారు. జనసంఘ కార్యకర్తలు జాగ్రత్త పడాలని అభ్యర్థులతో సహా ఎన్నికలకు పూర్తి ప్రయత్నాలతో సిద్ధంగా వుండాలని కోరారు.

వాజ్‌పాయ్ వివరణ

సభానంతరం శ్రీ వాజపాయ్ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఇంకా ఇలా చెప్పారు:

"ప్రతౌస్వామ్యానికి, చట్టానికి లోబడి ఉండే అన్ని పార్టీలను ఒకే వేదిక మీదకు తీసుకురావడానికే మా పార్టీ కృషి చేస్తుంది. జయప్రకాశ్‌నారాయణ ప్రారంభించిన ఉద్యమం సమిష్ట లక్ష్యం సాధనకు అన్ని ప్రతిపక్షాలు కలసి పనిచేయడానికి మంచి అవకాశం కలిగిస్తున్నది. అన్ని ప్రజాస్వామ్య పార్టీలు జె. పి. ఉద్యమాన్ని పూర్తిగా బలపరిస్తే, యుద్ధరంగంలో రెండు శ్రేణులు స్పష్టంగా ఏర్పడే రోజు రాగలదు. ఒక పక్షాన అధికార పక్షం, మరో పక్షాన శాంతియుతంగా మార్పులు తీసుకురావాలన్న ప్రతిపక్షం యుద్ధరంగంలో నిలబడతాయి. అప్పుడు సార్వత్రిక పోరాటం ప్రారంభమవుతుంది.

ఎన్నికలలో కాంగ్రెసును గట్టిగా ఎదుర్కొనడానికి ప్రతిపక్షాల మధ్య విభేదాలను తొలగించుకోవాలి

కనీస సమస్యా కార్యక్రమం చేపట్టి ప్రతిపక్ష అభ్యర్థులంతా ఎన్నికలలో పోటీ చేయాలి ఒకే ఎన్నికల గుర్తు ఉండాలి అభ్యర్థుల ఎంపికలో వివాదం వస్తే తుది నిర్ణయాన్ని శ్రీ జయప్రకాశ్‌నారాయణకు విడిచిపెట్టాలి

పార్లమెంటులో ప్రతిపక్షాల ఐక్య వేదిక ఏర్పాటు ప్రతిపాదనను భారతీయ లోక్‌దల్ నిరాకరించడం వివారకరం దీనివల్ల ప్రతిపక్షాల ఉమ్మడి లక్ష్యానికి హాని కలుగుతుంది

లక్ష్య సాధనకు రాజకీయ పార్టీలు వెదికు మార్గమే పార్టీలే లక్ష్యంకాదు ఎద్దాంతాలలో విభేదాలు ఉన్నా, అధికారాన్ని వశం చేసుకోవాలన్న తక్షణ కర్తవ్యానికి పార్టీల మధ్య విభేదాలు అడ్డు రాకూడదు

సంపూర్ణ విప్లవం సాధించడానికి వీలుగా సుశిక్షితులైన కార్యకర్తలు గల పార్టీ అవసరం

ఈ పార్టీ ఎన్నికలలో పోరాడే యంత్రాంగంగా మాత్రమే ఉండరాదు శాసనసభలకు మాత్రమే, ఇది పరిమితం కారాదు ఆర్థిక, సాంఘిక దురన్యాయాలను, రాజకీయ అవినీతిని ఎదుర్కొనేందుకు ప్రజలను సమీకరించేదిగా ఈ పార్టీ ఉండాలి"

ఉత్పత్తి, పంపిణీ లోపాలవల్ల బలహీన వర్గాలకు కంట్రోల్డ్ వస్త్రాలు లభించని స్థితి

న్యూఢిల్లీ, డిశంబరు 22 : జనసామాన్యులు ఉపయోగించే స్టాండర్డ్ రకాల వస్త్రాలకు విపరీతమైన కొరత ఏర్పడటం పంపిణీ యంత్రాంగం తగినంతగా లేకపోవడం,అన్ని స్థాయిలలోనూ తప్పుడు పనులు జరుగుతూండటం ఫలితంగా సుమారు రెండు సంవత్సరాల క్రితంప్రవేశపెట్టబడినకంట్రోల్డ్ వస్త్రం పథకం, దానిని ప్రవేశ పెట్టడంలో పెట్టుకున్న సాంఘిక లక్ష్యాన్ని నెరవేర్చ లేకపోతున్నదని దేశవ్యాప్తంగా జరిగిన సర్వేవల్ల తెలిసింది.

పి. టి. ఐ. వార్తా సంస్థ దేశమంతటా కలతన కార్యాలయాల ద్వారా ఈ సర్వే జరిపించింది. కంట్రోల్డ్ వస్త్రాల పథకం ఫలప్రదం కావాలంటే ఉత్పత్తి స్థాయిలోనూ, పంపిణీ స్థాయిలోను కూడా పూర్తిశక్తిని వినియోగించి అవసరమైన మార్పులు చేయాలని సర్వేలో తేలింది.

పెక్కు కేంద్రాల నుంచి అందిన వార్తలనుబట్టి ఆర్థికంగా బలహీనవర్గాలవారు క్యూలలో నిలబడి ఎదురుచూడవలసిన వస్త్రాన్నదనీ, వారికి మామూలుగా లభించే వస్త్రం జనానికి ఆంతగానచ్చని బూడిదరంగు లాంగ్‌క్లాత్‌అనే తెలుస్తోంది. జనానికి కావలసిన చీరలు, ధోవతులు, పట్టింగులు, డ్రెస్సులు దాదాపు కనిపించడం లేదు. సక్రమంగా గాని లభించడం లేదు.

జవుళిమిల్లులు తాము ఏటా ఉత్పత్తి చేయవలసి వచ్చే కంట్రోల్డ్ వస్త్రంలో అధికభాగాన్ని నాణ్యత, వెడల్పు అంతగాఉండని బూడిదరంగు లాంగ్‌క్లాత్ రూపంలో ఉత్పత్తి చేస్తున్నాయని స్టాండర్డ్ వస్త్రాన్ని పంపిణీ చేసే సహకార సంఘాలు, ఇతర సంస్థలు తెల్పుతున్నాయి.

ప్రతిమిల్లు ఉత్పత్తిచేయవలసినకంట్రోల్డ్ వస్త్రం రకాన్ని, నాణ్యతను సృష్టంగా నిర్వచించి చెబితేతప్ప జన సామాన్యానికి ఈ పథకం ఎల్ల అంతగా ప్రయోజనం ఉండదని ఈ సంస్థలవారు నిపుణులు కూడా భావిస్తున్నారు.

లాంగ్‌క్లాత్, షర్టింగ్ ఉత్పత్తికి జవుళి సరిత్రమ కమిషనర్ ప్రస్తుతం నిర్ణయిస్తున్న స్పెసిఫికేషన్లు కనీస నాణ్యతతో ఆ రకాల వస్త్రాల ఉత్పత్తి జరిగేట్లు చూడడానికి చాలవని కూడా వారు ఫిర్యాదు చేస్తున్నారు.

కంట్రోల్డ్ వస్త్రాల ఉత్పత్తి విషయంలో ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయనందుకు మిల్లులపై విధిస్తున్న పెనాల్టీ, మేలురకం వస్త్రం ఉత్పత్తి చేసే లని గడించే లాభంలో పోల్చిచూస్తే అతిస్వల్పమని నిపుణులు పేర్కొన్నారు.

పంపిణీ వ్యవస్థ సవ్యంగా ఉండటంలేదని పట్టణాలలోనూ, నగరాలలోనూ వినియోగదారులు ఫిర్యాదు చేస్తున్నారు. మిల్లులు తయారుచేస్తే కాస్త మంచి రకం వస్త్రాలు నేరుగానో, లేక రోడ్డు పక్కదుకాణాలద్వారానో సంపన్నవర్గాలవారికి చేరుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు.

కొన్ని రాష్ట్రాలలో జరిపిన దర్యాప్తులు బట్టి, కంట్రోల్డ్‌వస్త్రం పంపిణీపై నిఘా వేసి ఉంచవలసిన రేషనింగ్ అధికారులు ఆహార ధాన్యాల పంపిణీలో తలమునకలుగా నిమగ్నులై ఉన్నట్లు తెలియ వచ్చింది.

పంపిణీ కేంద్రాల సంఖ్య తక్కువగా ఉండటమేకాక, తమ ఇళ్ళకు దూరంగా ఉంటున్న వని, వస్త్రం అభ్యమవుతున్నదన్న సమాచారం అధికారులు సవ్యంగా తెల్పడం లేదని, పంపిణీ కేంద్రాలు ఆమ్ముతున్న వస్త్రం గూర్చిగాని రేటునుగాని తెల్పే సైన్ బోర్డులను ప్రదర్శించడం లేదని కూడా వినియోగదారులు ఫిర్యాదు చేస్తున్నారు.

వినియోగదారుల ప్రతిఘటనవల్లను,ద్రవ్య సరఫరా తగ్గడంవల్లను పెక్కు పట్టణాలలోను, నగరాలలోనూ మేలురకాల వస్త్రాల ధరలు ఇటీవల స్వల్పంగా తగ్గాయి. అయినప్పటికీ కంట్రోల్డ్ వస్త్రాల ధరలకు మేలురకాల వస్త్రాల ధరలకు మధ్యగల అంతరం ఇంకా చాలా ఎక్కువగా ఉండటంవల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు ఈ తగ్గుదల అంతగా లోడ్పడటం లేదు.

సహకార సంస్థం ఉద్యోగులు చిన్న వ్యాపారులతో షరతుకయ్యారనీ,అందువల్ల కంట్రోల్డ్ వస్త్రాలు ఎవరికోసం నిర్దేశించబడ్డాయో వారికి అందడం లేదని, స్వేచ్ఛావణిలో రెట్టింపుధరకు ఈ వస్త్రాలు లభ్యం అవుతున్నాయనీ హైదరాబాద్ నుంచి అందిన వార్తలు తెల్పుతున్నాయి.

గిరిజన సంక్షేమ పథకాలు: శ్రీ భాట్టం సూచనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 22 : గిరిజనుల ఉద్ధరణకోసం గిరిజన సంక్షేమశాఖ ద్వారా రు. 10 కోట్లు, మిగతా శాఖల ద్వారా రు. 64 కోట్లు 5వ పంచవర్ష ప్రణాళికలో ఖర్చు పెట్టదలచామని గిరిజన సంక్షేమశాఖామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నిన్న జాబ్లీ హాలులో జరిగిన గిరిజన సంక్షేమ అధికారుల సభలో మాట్లాడుతూ చెప్పారు.

ఇంతవరకు గిరిజన సంక్షేమంపై వెచ్చించిన సొమ్ముకు తగిన ఫలితాలు కనిపించనందుకు మంత్రి తమ విచారాన్ని వెల్లడించారు. గిరిజనులను ఉద్ధరించాలంటే వారి సంక్షేమానికి అంకితమైన కార్యకర్తలు అవసరమని, అక్కడ కృషి చేసే వారిని కదవకుండా వుంచడం అవసరమని కూడా ఆయన అన్నారు.

గిరిజన ప్రాంతాల జిల్లా కలక్టర్లు, జిల్లా అధికారులు, గిరిజనాభివృద్ధి నిమిత్తం ఆచరణయోగ్యమైన అందుబాటులో వుండే ప్రణాళికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ చెప్పారు గోదావరి ప్రాంతంలో ఎత్తి పోతపొగుకు, బాపుంత్రవ్వకం, నీటివసరులు ఏర్పాటువల్ల గిరిజన ప్రాంతాలను బాగు చేయదలచామన్నారు. గిరిజనుల పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పించాలని, కాఫీతోటల పెంపకం ద్వారా సాలు పొడవునా గిరిజనుల చేతినిండా పని కల్పించాలన్నారు.

సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి శ్రీ ఎం. ఎ. హాలీం అభినందనలు తెలిపారు.

మంత్రి శ్రీ రామమూర్తి కాఫీతోటల పెంపకాన్ని గురించి అధిక సహాయాన్ని రాబట్టడానికి కేంద్రప్రభుత్వ అధికారులతో మాట్లాడడానికి నేడు నివాసంలో ఢిల్లీ వెళ్ళారు.

రావణ లీల ప్రదర్శనల నిషేధానికై తమిళనాడు గవర్నర్‌కు విజ్ఞప్తి

మద్రాసు, డిశంబరు 22 : తమిళనాడులో ద్రవిడ కజగం వారు ఈ నెల 25న ఉద్దేశించిన రావణ లీల — రాముని బొమ్మల దగ్ధం కార్యక్రమాన్ని నిషేధించాలని కోరుతూ రాష్ట్ర హిందూ ఆలయాల రక్షణ సంఘం వారు గవర్నరు శ్రీ కె. కె. షా కు ఒక వినతిని సమర్పించారు.

ఇలా శ్రీరామచంద్రుని అవమానపరచడం దేశంలోని హిందువులందరిని కించపరచినట్లు కాగలదని ఏరీ వినతికలో వివరించారు. ఇండియన్ పీనల్ కోడ్ నిబంధనల కింద రామలవారి బొమ్మను — చిత్రపటాలను దగ్ధం చేయడం చట్టవిరుద్ధమైన చర్య కాగలదన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి విజ్ఞప్తిని కూడా పాటించకుండా, రావణలీల—శ్రీరాముని బొమ్మ దగ్ధం కార్యక్రమం ఈ నెల 25న జరపడానికి నిదరాలతో కూడిన కార్యక్రమాన్ని ద్రవిడ కజగంవారు సిద్ధం చేశారు.

వైష్ణవదాస్ హెచ్చరిక

రాయపూర్, డిశంబరు 22 : డిసంబరు 25వ తేదీన రావణలీల ఉత్సవాలు జరుపుతామని, రామునిబొమ్మలు తగులబెట్టనని డి. కె. కార్యకర్తలు తలపెట్టిన కార్యక్రమాన్ని నిరోధించలేక పోతే శ్రీ ఎం. కరుణానిధి నాయకత్వాన పనిచేస్తున్న తమిళనాడు ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయవలసిందని అఖిల భారత రామానంద్ సంప్రదాయ సంస్థ అధ్యక్షుడు మహంత్‌వైష్ణవదాస్ నిన్న రాష్ట్రపతికి, ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు.

డి. కె. ఇరాంటి బాధ్యతా రహిత మైన చర్యకు పాల్పడితే దేశవిభిన్నత్వానికి దారి తీయవచ్చు కాబట్టి దోషం చేసుకోవలసిందని కోరుతూ కంచికామకోటిపీఠం శంకరాచార్య సీతాధిపతులందరికీ మహంత్ వైష్ణవదాస్ టెలిగ్రామ్‌లు ఇచ్చారు.

రాష్ట్రపతి, ప్రధానమంత్రి దోషాన్ని గట్టిగా కోరేలాకు ఆయన విన్నవించారు ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

ఇలాంటి జాతి వ్యతిరేక చర్యను పాల్పడేటు డి. కె. నాయకులను రెచ్చగొట్టడంలో విదేశాల ప్రమేయం ఉన్నదనడానికి ఖచ్చితమైన సాక్ష్యాలు కలవు మహంత్ అన్నారు.

సమితి తీర్మానాలపట్ల అమెరికా విచారం

న్యూయార్క్, డిశంబరు 22:సమితిసర్వ ప్రతినిధి సభ ఏకపక్షంగాను, నిరంకుశ ధోరణిలోను నిర్ణయాలు తీసుకుంటున్నదని అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ విచారం వ్యక్తపరిచారు.

సమితి ప్రధాన కార్యదర్శి వాల్డ్‌హీమ్‌ను సర్వ ప్రతినిధి సభ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ బవుటెఫ్లికా (అల్జీరియా)ను నిన్న కిసింజర్ కలుసుకుని పై విధంగా చెప్పారు.

పశ్చిమాసియా, సైప్రస్ సమస్యలపై వీరు చర్చించారు. సమితి సర్వ ప్రతినిధి సభ వాస్తవిక పరిస్థితులకు వ్యతిరేకంగా తీర్మానాలు చేయడం పట్ల తమ ప్రభుత్వం అసంతృప్తి చెందుతున్నదని ముఖ్యంగా పశ్చిమాసియా విషయంలో అన్ని తీర్మానాలు అరబ్బులకే విజయాన్ని కలిగించేవిగా ఉన్నవని, ఏబంధ దేశాలు, కమ్యూనిస్టు దేశాలు ఏకమై ఈ విధంగా చేస్తున్నందుకు అమెరికా దాని మిత్ర రాజ్యాలు చాలా విచారపడుతున్నవని కిసింజర్ పేర్కొన్నారు.

భారత ప్రభుత్వానికి రష్యా, సోషలిస్టుల కితాబులు: సుందరయ్య విమర్శ

విజయవాడ, డిసెంబరు 22 : మన దేశంలో ప్రజాతంత్ర ఉద్యమాలను తీవ్ర నిర్బంధకాండ ద్వారా అణచి వేస్తున్న శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం అభ్యుదయకర మైనదనీ సోవియట్ యూనియన్, ఇక్కడి భూతవాద కమ్యూనిస్టులు కొనియాడడం పరికాదని, ఈ విధానం ఇక్కడి ప్రజాతంత్ర ఉద్యమాలను వారి కలిగిస్తుందని మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య పేర్కొన్నారు విమర్శించారు.

మార్క్సిస్టు పార్టి రాష్ట్ర శాఖ కార్యాలయం సూర్యా భవనాని ప్రారంభోత్సవం చేసిన తర్వాత ఏర్పాటు చేయబడిన సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పారు. ఈ సభకు రాష్ట్రపార్టీ నాయకుడు శ్రీ గుంటూరు వెంకయ్య అధ్యక్షత వహించారు.

కార్మిక, కరక ఐక్య పోరాటాల ద్వారా మాత్రమే మన దేశంలో ఒప్పైన బలమైన ప్రజాస్వామ్యాన్ని సాధించగలమని, ఆ తర్వాత సోషలిజాన్ని నిర్మించడం సాధ్యపడుతుందని, ఇదే తమ పార్టి దృఢమైన విధానమని శ్రీ సుందరయ్య పేర్కొన్నారు.

కాని సి పి ఐ కాంగ్రెసుతో పొత్తు పెట్టుకుని తన అవకాశవాద విధానాలద్వారా ప్రజా ఉద్యమాలను దెబ్బతీస్తున్నదని ఆయన విమర్శించారు

ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని సోవియట్ ప్రభుత్వము, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ అధినేత శ్రీ బ్రెజ్నేవ్‌లు సోషలిస్టు ప్రభుత్వమని తీర్మించడం విచారకరమని ఆయన అన్నారు పైగా ఇక్కడి ప్రజాతంత్ర పోరా

మిగతా 4 వ పేజీలో

రాష్ట్రంలో ఆర్డినెన్స్‌ల రాజ్యంపై విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 22 : "మనం ఆర్డినెన్సుల రాజ్యంలోకి పోతున్నాము. ఈ సంగతి చెబితే ముఖ్యమంత్రికి ఆగ్రహావేశాలు వస్తున్నాయి. కాకపోతే ఈ మధ్యను పబ్లిక్ సర్వీస్ సభలో ముఖ్యమంత్రి చూపిన ఆగ్రహానికి సంజాయిషీలేదు," అంటూ శాసన సభ్యులు శ్రీ ఎ. శ్రీరాములు, శ్రీ రంగదాస్ ఒక ప్రకటనలో వివరించారు.

మొన్నను జారీ అయిన మూడింటిలో కలిసి మొత్తం ఆరు ఆర్డినెన్సులు జారీ అయినవని, ఇందులోనే డెయిన్‌జేడినెస్సు పెడిగింపు, వినోదం పన్నులో మున్సిపాలిటీల వాటా తగ్గింపు చేరివున్నాయన్నారు. వీనిని గురించి ప్రతిపక్షాల విమర్శ పిచ్చగావున్నదని ముఖ్యమంత్రిచేసిన వ్యాఖ్య, విమర్శకులకు ప్రజలలో ఎంతగా బలం వున్నదీ తనకు తెలుసునని చెప్పినమాట ఆయన ఏ స్థాయిలో మాట్లాడుతూ వున్నదీ స్పష్టం చేస్తున్నదని వీరి ప్రకటనలో ఉదాహరించారు. రాము ఎన్నికైన ప్రతినిధులమే కాని నామినేట్ చేయబడిన వారము కాదన్నారు.

భూమి శిస్తుల వ్యవస్థను గురించి చాలా కాలంగా చర్చలు, కమిటీల సిఫార్సులు కలవని, ఇవి ముఖ్యమంత్రికి తెలిసి వుండకపోవచ్చు నన్నారు. ఈ శిస్తుల వ్యవస్థలోని అసమన్యాయపద్ధతి అదాలంగా ఛట్టాలు చెంచిన భారం భరించలేని వారిని మరింతగా క్రుంగదీస్తున్నదన్నారు. అలాగే ధాన్యం లేవీ కూడా చిన్న రైతులకు భారంగా వుందని, ఇవి సేకరించిన ధాన్యం స్థానికనాడవానికి రాక, కేంద్రంకోటాలు పోతున్నదని, ఇవి ముఖ్యమంత్రి అర్థం చేసుకోకుండా తాము చేసిన వ్యాఖ్యానాలన్నిటినుల్లు విమర్శించారు. అందువల్లనే తాము ప్రతిపక్షాలు, ప్రజా సంస్థలు, యువజన, కార్మిక సంఘాల ప్రతినిధులు సమావేశం ప్రజా సమస్యలపై చర్చించి జనవరి 30 ఉదయం 10 గంటలకు నిర్ణయాలు చేస్తున్నామని వీరి ప్రకటనలో వివరించారు.

రైలు దోపిడీ

నవాడా, డిసెంబర్ 22 : గయ నుంచి వస్తున్న 332 డవున్ ప్యాసింజరు రైలును కొంత మంది దోపిడిగాండ్రు నేటి ఉదయం దారిలో ఆపివేసి తుపాకులు, కత్తులు, రివాల్వరు చూపి ప్రయాణికులను బెదరించి ఆరు లక్షల రూపాయిల విలువయిన అన్నులను దోచుకుని పోయారని ఇక్కడకు అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

దోపిడిగాండ్రు 12 మంది పొద్దున ఎనిమిది జట్టుగా వీలిపోయి ఈ దోపిడీ సాగించారు. ప్రయాణికుల నుంచి వచ్చిన ప్రతి ఘటనను ఎదుర్కొనడానికి వారు కాల్పులు జరిపినప్పుడు వీరుగురు ప్రయాణికులు గాయపడ్డారు.

తూర్పు రైల్వేలోని కర్మాడా రైల్వేహాల్టు వద్ద ఈ సంఘటన జరిగింది. ఇక్కడ రైలును దోచుకోవడం గత రెండు రోజులో ఇది రెండవసారి. మొన్న ఇదే రైలును ఈ హాల్టు వద్ద ఆపి దోచుకున్నారు.

భూ సంస్కరణల కేసుల విచారణకు 65 ట్రిబ్యునల్స్

— డిసెంబర్ 25 నుంచి పని ప్రారంభం

హైదరాబాద్, డిసెంబరు 22: భూసంస్కరణల అమలు మూలంగా ఉత్పన్నమయ్యే కేసులను పరిష్కరించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 65 ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేసింది.

ఈ ట్రిబ్యునల్స్ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 25 నుంచి పని చేయనారంభిస్తాయి రాష్ట్రంలో భూసంస్కరణలు 1975 జనవరి 1 నుంచి అమలులోకి వస్తాయి. పని భారాన్ని బట్టి ఈ ట్రిబ్యునల్స్ సంఖ్యను పెంచే అవకాశం వున్నదని నేడిక్కడ అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

—:o:—

సాపోబోమ్, డిశంబరు 22 : గిరి అభాతంలో ఉన్న పొర్నుగేను సలు దీవుల్లైన సాపోబోమ్, ప్రిన్సిపేలకు వచ్చే జిల్లాలో సంపూర్ణ స్వాతంత్ర్యం లభిస్తుంది.

యు. పి. లో చలిగాలి: 44 మంది మృతి

లక్నో, డిశంబరు 22 : యు. పి. లో చలిగాలి విపరీతంగా వీస్తున్నది. ప్రతాప్‌గర్ జిల్లాలో ఈ రోజు ఇద్దరు పిల్లలు మరణించారు, వీరితో చలిగాలులవల్ల మరణించిన వారి సంఖ్య రాష్ట్రం మొత్తం మీద 443 పెరిగింది.

1949 ఒప్పందానికి కట్టుబాటు: అన్ని అంశాలపై సమిష్టి దృక్పథం : భారత్—భూటాన్‌ల నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 22: భారత్, భూటాన్ దేశాల ప్రభుత్వ సంబంధాలకు సంబంధించి అన్ని అంశాలపై సమిష్టి దృక్పథం అవలంబించాలని రెండు దేశాలు నిర్ణయించాయి. 1949 ఒప్పందం ప్రకారం ఈ రెండు దేశాల ఉమేతాల విధానంలో సమిష్టి సమన్వయాన్ని కొనసాగించాలని కూడా రెండు దేశాలు నిర్ణయించాయి.

భూటాన్ రాజు జిగ్మెసింఘేవాంగ్‌చుక్ ఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో చర్చలు జరిపిన దరిమిలా నేడు సంయుక్త పత్రికా ప్రకటన విడుదల అయింది. ఈ పత్రికా ప్రకటనలో పై అంశాలను పేర్కొన్నారు.

1949 లో భారత్ భూటాన్ దేశాల మధ్య మరియు ఒప్పందానికి అనుగుణంగా ఎల్లప్పుడు స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య సమస్యలు సమస్యలు ఎప్పుడు సమస్యలు సమస్యలు సమస్యలు అవసరమైనప్పుడు యిరు దేశాల నాయకులు సమావేశమవుతారని స్పష్టీకరించారు.

భూటాన్ రాజుగా సింహాసనం అధిష్ఠించాక శ్రీ వాంగ్‌చుక్ భారత్‌కు రావటం యిదే ప్రథమం.

ఢిల్లీనుండి నేడు దేశంలోని వివిధ ప్రాంతాల సందర్శనకు బయలుదేరే ముందు భూటాన్ రాజు నివాసాన్నాశయంలో ప్రసంగిస్తూ భారత్ చేస్తున్న ఉదార సహాయానికి కృతజ్ఞత తెలిపారు.

లక్షణ నిర్మాణం, భారత్, భూటాన్ ప్రభుత్వ విషయంలో ప్రస్తుతం కొన్ని సమస్యలు, విషయంలో రెండు దేశాల నాయకులు సంతృప్తిని వెలిబుచ్చారు. అంతర్జాతీయ లంతాల పై రెండు దేశాల మధ్య విశ్వాస ప్రాయం పుష్టిగా, నాయకులు పేర్కొన్నారు.

ఢిల్లీలో ఘనంగా వీడ్కోలు : బొంబాయిలో ఘన స్వాగతం

19 సంవత్సరాల వయస్సు గల భూటాన్ రాజు ఢిల్లీలో 4 రోజులపాటు భారత నాయకులతో చర్చలు జరిపిన అనంతరం బొంబాయికి బయలుదేరివెళ్లారు ఆయనకు రాష్ట్రపతి ఫఖ్రుద్దీన్ అలీ అహ్మద్, ఆయన సతీమణి, ప్రధాని, విదేశాంగమంత్రి శ్రీ చవాన్, కేంద్ర ఆరోగ్య మంత్రి డా. కరణ్‌సింగ్ ప్రభృతులు ఘనంగా వీడ్కోలు చెప్పారు.

భూటాన్ రాజు భారత వైమానిక దళానికి చెందిన ప్రత్యేక టి. యు. 124 రకం విమానంలో ఎక్కగానే గౌరవ సూచనగా 21 ఫిరంగులు మోగాయి.

భూటా

ఆంధ్రలో బీహారు రకం పరిస్థితి: రాష్ట్ర జనసంఘ్ విమర్శ — హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 22 : ఆంధ్ర ప్రజలలో పరిస్థితులు బీహారులోని నానికి భిన్నంగా లేవని, బీహారు పద్ధతి ఆందోళనకు తమునయిన పరిస్థితులు కలవని రాష్ట్ర జనసంఘ కార్యవర్గం అభిప్రాయపడుతున్నది. రాష్ట్ర ప్రజలు ఇందుకు అనుగుణంగా ఆయత్తం కావాలని, అవినీతి—ఆశ్రిత పక్షపాతానికి నిలయమైన ప్రభుత్వాన్ని తొలగించడానికి శాసనసభలోను— బయటా కూడా పోరాటం సాగించడంలో ప్రతిజ్ఞా బద్ధులు కావాలని వీరు తమ తీర్మానాల ద్వారా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి. వి. ఎన్. రాజు అధ్యక్షతను ఆంధ్రప్రదేశ్ జనసంఘ కార్యవర్గ సమావేశాలు ఇక్కడ ప్రారంభమైనాయి. సర్వశ్రీ ని. రామారావు (ఎం. ఎల్. సి.), ఎల్. ఎన్. రాజు (ఎం. ఎల్. సి.), ఎంగారు లక్ష్మణ్ (కార్యదర్శి), జి. ఎం. భాకూర్ (ప్రాంతీయ కార్యదర్శి) ఈ సమావేశంలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాజకీయ—ఆర్థిక పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని, ఒక ఏడాది సంవత్సరాల ప్రభుత్వం ప్రజల ఆశలను తీర్చలేకపోయిందని, ఆయన చేసిన పెద్ద పెద్ద హామీలు ఫలించకపోవడంతో ప్రజలలో నిరాశ—నిస్పృహ పెరిగిందని, వీరు రాజకీయ తీర్మానంలో వివరించారు. రాష్ట్రం ఆర్థికంగా దివాలా అంచులదాకా చేరి, ఆదాయం పెరుగుతున్నదని చెప్పి, ఆహారధాన్యాలు స్వేచ్ఛగా రవాణాకు అవకాశమిస్తామని, ధాన్యాల దొంగ రవాణాను అరికడతామని, పురపాలకసంఘాలకు సరాసరి ఎన్నికలు జరిపిస్తామని చేసిన వాగ్దానాలు చెల్లింపలేదని, సహకార సంఘాలకు కొందరు వ్యక్తుల రాజకీయమైన పునరుద్ధరణకు నామినేషనులు వేశారని కృష్ణా జలాల అవార్డు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, ఎరువుల సప్లయిలలో కేంద్రం మంచి రాష్ట్రానికి న్యాయం జరిపించలేకపోయారని విమర్శించారు. లెవీలు రవాణాలపై ఆంక్షలు వల్ల కృత్రిమంగా కొరత పరిస్థితులు ఏర్పడి కిలో బియ్యం 3 రూ ఆమ్మే పరిస్థితులు మిగులు రాష్ట్రమూ ఏర్పడ్డాయన్నారు. ఆర్డినెన్స్‌ల జారీ చేసి, జిల్లాల స్థాయిలో తన పర్యాన్ని బలపరుచుకోడానికి కమిటీల— అధ్యక్షుల నియామకాలు మంత్రులు చేస్తున్నారని ఆరోపించారు ఇది ప్రభుత్వ యంత్రాంగానికి చికాకు తెస్తున్నదని, పోలీసులు సాంఘిక విచ్ఛిన్న శక్తులతో కలసి వ్యవహరిస్తున్నవని కూడా విమర్శించారు.

రైతుల సమస్యల ఉద్యమానికి పిలుపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

సూర్యాపేట, డిసెంబరు 22 : రాష్ట్రములో ఇప్పటికే ఆహారోత్పత్తిపై అధిక వ్యయప్రయాసలతో క్రుంగిపోతున్న అదనపు భారాన్ని విధిస్తూ రాష్ట్రప్రభుత్వం ఇటీవల జారీ చేసిన అదనపు భూమి శిస్తు, వాణిజ్య పంటల ప్రత్యేక పన్ను, డెల్టా ప్రాంతం మురుగుపారుదల సెస్సు వసూలు కొనసాగించే అర్డినెన్స్‌ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర జనసంఘం ప్రతినిధి సభ నేడిక్కడ కోరింది.

అలాగాని పక్షంలో యావత్తు రైతాంగం—వినియోగదారులు సమిష్టి ఉద్యమాన్ని ప్రభుత్వం ఎదుర్కొనవలసి ఉంటుందని ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాన్ని ప్రతిఘటించడానికి రాష్ట్రంలోని అన్ని స్థాయిలలోను పార్టీ సంఘాలు సమాయత్తం కావాలని జనసంఘం ప్రతినిధి సభ పిలుపునిచ్చింది.

శ్రీ పి. వి. ఎన్. రాజు అధ్యక్షతన ఇక్కడ గాంధీ పార్కులో జరిగిన సభలో పై మేరకు రాష్ట్ర కిసాన్ సభ సమావేశకర్త శ్రీ ఎం. జగన్మోహనరెడ్డి ప్రతిపాదించిన తీర్మానాన్ని సభవారు ఆమోదించారు. శ్రీ ఎల్. ఎన్. రాజు, శాసనమండలి సభ్యుడు దాన్ని బలపరిచారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి 400 మంది ప్రతినిధులు ఈ సభకు హాజరైనారు.

ఎరువులు—విత్తనాలు, క్రిమిసంహారక మందులు తీవ్రమైన కొరతవల్ల చీకటి బజారులో అధిక ధరలకు కొనుగోలు చేస్తూ, రైతులు అప్పుడే చెన్నువిరిగి ఉన్నారని, అందువల్ల ధాన్యం ధర నామమాత్రంగా పెరిగినా రైతులకు ఏమాత్రం కూడా లాభం లేకుండా పుందని తీర్మానంలో తెలియజేశారు.

ధాన్యం లెవీ ధర మార్కెట్‌లో ధర మధ్య వ్యత్యాసం వల్ల రైతులకు జరుగుతున్న అన్యాయం ద్వారా క్వింటాలుకు దాదాపు రు. 40ల నష్టంతో పరోక్షంగా పన్ను చెల్లిస్తున్నట్లే అయిందని, లెవీ ధాన్యంపై క్వింటాలుకు రు. 10 లు చొప్పున బోనస్ కేంద్రం మంచి పొందుతూ రాష్ట్రప్రభుత్వం క్వింటాల్ అమ్మకానికి రు. 20లు చొప్పున వసూలు చేస్తూ ఆహార సంస్థ లెవీ వ్యవహారంలో మధ్య దళారిగా తయారైనదని తీర్మానం విమర్శించింది.

శ్రీ జగన్మోహనరెడ్డి మాటాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో భూమిశిస్తు అన్ని రాష్ట్రాలలో కన్నా హెచ్చు అని, ఉభయ శాసనసభల పరిశీలక సంఘం ఎదుట 50 శాతం పెంచాలనే ప్రతిపాదన వుండగా, శిస్తులు పెంచుతూ కొత్తవాటిని విధిస్తూ అర్డినెన్స్‌లు జారీ చేయడం ద్వారా ప్రజాస్వామ్య సూత్రాలన్నింటిని గాలికి వదిలివేయడం జరిగిందని విమర్శించారు.

విశాఖ జిల్లాలో చేనేత కార్మికులు - కొన్ని సమస్యలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విశాఖ జిల్లాలో 25,000 మగ్గాలు ఉన్నాయి. ఇందులో 30 శాతం మగ్గాలు సహకార సంఘములలోను, 50 శాతం మగ్గాలు నేతగాళ్ల దగ్గరుండి మిగతా 20 శాతం మగ్గాలు స్వతంత్రముగాను పని చేయుచున్నాయి. సహకార రంగంలో పని చేయుచున్న పారిశ్రామికులకి నెలకి ఒక వారం రోజుల కయినను సరిపోవు పని అందడం లేదని వారంటున్నారు. దీనికి కారణం సహకార సంఘాల ఆర్థిక లోపాలు, నూలు ధరలలో తరచూ వస్తున్న హెచ్చు తక్కువలు, ఉత్పత్తి అయిన సరుకు సకాలంలో విడుదల అవకపోవడం, మరికొన్ని కారణాలు. ప్రభుత్వం ఏటా 45 రోజుల పాటు చేనేత వస్త్రాలపై 10 శాతం రిబేటు ఇస్తూ ఉంటుంది. ఈ రోజులలో కొద్దిగా అమ్మకాలు జరిగి, సరుకు నిలువల అవుతుంది. ప్రభుత్వం ఇటీవల 5 శాతం మాత్రమే రిబేటు ఇవ్వడానికి నిర్ణయించడం వలన ఈ ప్రోత్సాహం కూడా సన్గగిల్లింది. కేంద్ర చేనేత సహకార సంఘములవారు ప్రాథమిక సహకార సంఘములవారికి అమ్మకము చేయుచున్న నూలు రేటు మార్కెట్‌లో లభ్యమవుతున్న రేటు కన్నా 20 శాతం ఎక్కువగా ఉంటోంది అనే ఫిర్యాదు కూడా వుంది.

ఇది ఇలా ఉండగా, విశాఖ జిల్లాలో 1971 నుంచీ రిబేటు సద్వినియోగ ప్రాథమిక సహకార సంఘములకు ప్రభుత్వం నుండి రు. 10 లక్షలు రావలసి ఉంది. ఈ బకాయిలు చెల్లిస్తున్నప్పుడు మొత్తంలో 20 శాతం నుండి 25 శాతం కోత కోసి ఇస్తున్నట్లు కూడా తెలుస్తున్నది. సంవత్సరములు తరబడి ప్రభుత్వం దగ్గర ఉండి పోయిన బకాయిలు మొత్తానికి సక్రమ చెల్లింపులకోసం సరికనా ఈ కోత కూడా ఎందుకు చేస్తున్నారో తెలియచేయడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. సహకార సంఘాల నుండి ఈ సహకార నిరాకరణ సరుకు విశాఖ జిల్లాలో 70 శాతం చేనేత కార్మికుల జీవితం సరిగ అస్తవ్యస్తమయింది.

ఈ మధ్య విశాఖపట్నం సర్కిల్‌లో జరిగిన విశాఖపట్నం చేనేత పనివారి మహాసభలో ఈ విషయాలు ప్రస్తావనకి వచ్చాయి. సంఘం సంక్షేమ మంత్రి శ్రీ భాస్కరం శ్రీరామమూర్తి, విశాఖపట్నం నుకకజడిల వర్గాల సంఘ అధ్యక్షుడు శ్రీ గొర్రిపాటి బుచ్చి అప్పారావు పాల్గొన్న ఈ మహాసభలో చేనేత పారిశ్రామిక రంగంలో గత మూడు దశాబ్దాలుగా కృషి చేస్తున్న శ్రీ రావత్తి విశ్వనాథరావు చేనేత రంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలు నాయకుల నుండి ఉదహరించారు. శ్రీ రావత్తి విశ్వనాథం నిర్వాణిత్వం చేనేత కాంగ్రెసు అధ్యక్షులు చేనేత పారిశ్రామికులకి జరిగిన అన్యాయం చేయడం బ్యాంకుంద్వారానే, సహకార బ్యాంకుల ద్వారాను అప్పులు ఇవ్వడం నాలినిజాలుకోవాలని ఈ మహాసభలో ఉద్ఘాటించడం జరిగింది.

చేనేత పారిశ్రామికులకు ఒకవేళ మార్గాలుగా మాత్రమే గుర్తించినన్నాళ్లు ఈ చేనేతరంగం ప్రగతి సాధించలేదు. వస్త్ర కళలకు, ప్రాచీన కళలకు గుర్తింపుగాను, విదేశీ వాణిజ్యాభివృద్ధికి, విదేశీమారకం ఆర్జించే పరిశ్రమగానూ ప్రభుత్వం గుర్తించినప్పుడు మాత్రమే ఈ చేనేత పరిశ్రమ నిజమయిన ప్రగతి సాధించగలదని సమ్మతి.

కుంభకోణాలపై వాగ్యుద్ధంతో ముగిసిన పార్లమెంటు శీతాకాలం సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 22 : అరువారాల పాటు కొనసాగిన పార్లమెంటు శీతాకాల సమావేశంలో దిగుమతి లైసెన్సుల కుంభకోణం, దానిని పురస్కరించుకుని వచ్చిన హక్కుల తీర్మానాలు, రాజకీయ బాణాసంచా ప్రాధాన్యత వహించాయి.

లోక్‌సభలో ప్రతిపక్షాలన్నీ కలసి మంత్రుల మీద, ప్రత్యేకించి రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రామీద దాడి జరపడంలో నిమగ్నం కావడంతో శాసన నిర్మాణ తదితర అధికార కార్యకలాపాలు రోజుల తరబడి నిలిచి పోయాయి. చిగుమతి లైసెన్సుల కుంభకోణంపై సి. బి. ఐ. దర్యాప్తు జరిపి సమర్పించిన నివేదికను, తత్సంబంధమైన పార్లమెంటరీ సంఘంచేత దర్యాప్తు జరిపించాలని సమావేశాంతంలో ప్రతిపక్షాలు మళ్ళీకోరాయి.

సి. బి. ఐ. నివేదిక ప్రచురణ సమస్యపై ప్రభుత్వానికి ప్రతిపక్షానికి మధ్యగల విభేదాలను తగ్గించడానికి రాజ్య సభలో సి. పి. ఐ. నాయకత్వం ప్రయత్నించింది.

లోక్‌సభలో శ్రీ మొరార్జీదేశాయ్ ప్రతిపక్షానికి నాయకత్వం వహించడానికి ముందుకు వచ్చినప్పుడు అక్కడ కూడా సి. పి. ఐ. ఇలాంటి ప్రయత్నమే జరిపింది.

ప్రతిపక్షం ప్రయత్నాలు కాంగ్రెసు సభ్యులకు ప్రత్యేకించి సమావేశం ద్విపక్ష యోగ్యతలో అగ్రహం కలిగించింది. ప్రతిపక్ష సభ్యులలో ఒకరిపై హక్కుల తీర్మానం తెచ్చి, ఎదురు దాడి చేయడానికి వారు ప్రయత్నించారు.

అయితే హక్కుల తీర్మానాలు వేటినీ కూడా సభాపతి అనుమతించలేదు.

చివరి వారంలో ఒక్క రోజున మినహా ఈ సమావేశ కాలంలో లోక్‌సభ బహుతక్కువ బిల్లులను ఆమోదించింది.

లోక్‌సభ ఆమోదించిన మొత్తం 19 బిల్లులలో 8 బిల్లులను డిసెంబరు 17 వ తేదీన ఆమోదించడం జరిగింది. వీటిలో అరింటిని ఎలాంటి చర్చ జరుపకుండా ఆమోదించారు.

ఇంతకుముందు జారీ అయిన మూడు అర్డినెన్సులస్థానే బిల్లులను ఆమోదించారు. ఇవే ప్రధానంగా జరిగిన శాసన నిర్మాణ కార్యక్రమం. అంతరంగిక భద్రతాచట్టాన్ని దొంగ రవాణా దారులకు వర్తింప జేయడానికి, ఆర్థికంగా దుస్థితిలో వున్న జవుళి మిల్లులను జాతీయం చేయడానికి, రాజకీయపార్టీల ఎన్నికల ఖర్చులను గరిష్ట పరిమితి చట్టం నుంచి మినహాయించడానికి ఈ శాసనాలు తీసుకురాబడ్డాయి.

లోక్‌సభ మొత్తం నిరవధికంగా వాయిదా పడేముందు ఇంకా 22 బిల్లులు అసరిష్కృతంగా ఉండి పోయాయి.

ఈ సమావేశంలో రెండు వాయిదా తీర్మానాల ప్రతిపాదనకు అనుమతి లభించి, చర్చించడం జరిగింది. చీపురులో శ్రీ జయప్రకాష్ నారాయణ్ నిర్వహిస్తున్న ఉద్యమం పై లోక్‌సభ సమావేశం మొదటి రోజున చర్చ జరిగింది. దేశంలోని కొన్ని ప్రాంతాలలో క్షామం పరిస్థితులపై మరొక రోజున చర్చ జరిగింది.

కొత్తగా పార్లమెంటరీ సంఘాలు ఏవీ ఏర్పడలేదు గాని, ఉభయ సభల అధ్యక్షుల ఆధ్వర్యంలో ప్రతిపక్ష నాయకులు ఇష్టాగోష్ఠి సమావేశాలు జరిపి, సి. బి. ఐ. నివేదికను పరిశీలించారు.

ఇతర పత్రాలను తమకు చూపాలన్న ప్రతిపక్షం కోరికను సత్యాగ్రహం బెదరింపు అనంతరం ప్రభుత్వం కొన్ని షరతులతో ఆమోదించిన తరువాత కొంతప్రశాంతత ఏర్పడింది. రాజ్యసభలో ఈ విషయమై అంత ఉద్రిక్తపూరితమైన వాగ్వాదాలు జరుగలేదు.

రెండు సభలలోనూ కూడా ఈ వివాదం అపరిష్కృతంగానే ఉండిపోయింది. దిగుమతి లైసెన్సుల కుంభకోణంపై పార్లమెంటరీ సంఘంచేత దర్యాప్తు జరిపించాలని సమావేశాంతంలో ప్రతిపక్షాలు మళ్ళీకోరాయి.

ఆర్థిక సుస్థిరతకు త్యాగం : మంత్రి శ్రీ నరసారెడ్డి విజ్ఞప్తి

కర్నూలు, డిసెంబరు 22 : ఆర్థిక స్వాతంత్ర్యంకోసం త్యాగం చేయడానికి ముందుకు వస్తున్న వారెవరూ ప్రస్తుతం అంతగా కనపడడంలేదని రెవిన్యూమంత్రి శ్రీ పి. నరసారెడ్డి కర్నూలు పట్టణ కాంగ్రెసు సోషలిస్టు కార్యకర్తల సమావేశంలో చెప్పారు. ప్రతివారు తమ హక్కుల కోసం పోరాడుతున్నారేకాని, ఎలాంటి ప్రతిఫలం లేకుండా సమాజానికి సేవచేయడానికి యిచ్ఛగించడం లేదన్నారు. ప్రజల వర్తమాన నైతికస్థాయిలో మార్పు రావాలని మంత్రి అన్నారు. ఒకరి నొకరు విమర్శించుకోవడానికిమారు సమాజంలోగల చెడును నివారించడం మంచిదన్నారు.

బ్లాక్‌మార్కెట్, కల్తీ, అవినీతి బాగా ఉన్నాయని, యివి రాజకీయాలలోకి కూడా ప్రవేశించాయని మంత్రి చెప్పారు. ఒక వర్గానికి మరొక వర్గానికి పోటీ ఉంటోంది. ప్రజలు తమ బాధ్యతలు గుర్తించి త్యాగాలకు సిద్ధం అయితే అర్థిక స్థిరత్వం వస్తుందన్నారు.

భూసంస్కరణం చట్టం అమలుకు భూస్వాములు తమ మిగులు భూమిని అధికారులకు స్వాధీనపరచవలసిందిగా మంత్రి శ్రీ నరసారెడ్డి విజ్ఞప్తి చేశారు.

గందరగోళం

శ్రీ ఎ. ఎస్. ఆర్. గుప్తా సమావేశానికి అధ్యక్షత వహించారు. జిల్లా కాంగ్రెసు కార్యవర్గంవారు సమావేశంకు హాజరు కాకుండుకు శ్రీ గుప్తా విమర్శించారు. ఆయన విమర్శలు సమావేశంలో ఉన్న డి. సి. సి. సభ్యులు కొందరి ఆగ్రహానికు గురయాయి. సమావేశానికి హాజరుకానివారిని వారు లేనపుడు విమర్శించరాదన్నారు.

స్థానిక కాంగ్రెసు వాదులు సరిహద్దు సంప్రదింపులు లేకుండా డి. సి. సి. సభ్యులను రాష్ట్ర కేంద్ర నాయకులు నియమించారని శ్రీ సుబ్బయ్యనాయుడు విమర్శించారు. సభలో కొంత గందరగోళం ఏర్పడింది. నంద్యాల, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పలాది రామయ్య సర్దుబాటు చేశారు. శ్రీ పలాది రామయ్య, శ్రీ బి. రామసుబ్బారెడ్డి, శ్రీ శివ భాష్యం, శ్రీ గిడ్డయ్య, శ్రీ మల్లికార్జునప్ప ప్రసంగించారు.

ప్రతిజిల్లాలోను భారీ పరిశ్రమలు ప్రారంభించడం వాంఛనీయమని కర్నూలు పట్టణ జాతీయ యువజన సంఘం సభ్యుల సమావేశంలో తీర్మానించారు.

ఘంటసాల సర్పంచ్ ఎన్నిక

చల్లపల్లి, డిసెంబరు 22 : దివి తాలూకా ఘంటసాల సర్పంచ్‌గా శ్రీ బండి వెంకట లక్ష్మీ నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. సర్పంచ్ శ్రీ గొర్రెపాటి బుల్లియ్య చౌదరి మరణంవల్ల ఈ ఎన్నిక జరిగింది. వీరికి చెందిన 6 వ వార్డులో ముందుగా జరిగిన ఉప ఎన్నికలో శ్రీ బండి రంగయ్య 9 వోట్ల మెజారిటీతో ఎన్నికైనారు. ఈ ఎన్నికలు ఉద్రిక్త వాతావరణంలో జరిగాయి. వార్డులో 144వ సెక్షన్ అమలుచేసి, పోలీసు కాపలా వుంచి, శాంతి భద్రతలకు భంగం లేకుండా పోలీసు అధికారులు ఎంతో కట్టుదిట్టంగా వ్యవహరించి మన్ననలు పొందారు.

గంటల పంచాంగం

(శ్రీ ఆనందనామ సం. మార్గశిర శు. నవమి :

1974వ సం. డిసెంబరు 23 సోమవారం

సూర్యోదయం : శు. నవమి : సా. 3.41, రోహిణి : రా. 11.57, వర్జ్యం : సా. 11.04 మొదలు 12.47 వరకు.

1974వ సం. డిసెంబరు 24 మంగళవారం

మంగళ : శు. దశమి : సా. 4.28, అశ్విని : రా. 1.01, వర్జ్యం : రా. 8.51 మొదలు 10.31 వరకు.

బాలకాండం
యామిజాల పద్మనాభస్వామి

10వ సర్గ

ఋషేః పుత్రస్య ధీరస్య
నిత్య మాశ్రమవాసినః
పితు స్స నిత్య సంతుష్టో
నా తిచక్రామ కశ్చనమార్ 8

నిత్యమూ వేదాధ్యయనముతోనూ, అగ్నిపూజలతోనూ, పితృసేవతోనూ ఆశ్రమంలోని ఏరాటి వనులూ బెదురూ లేకుండా గడుపుతూ సదా సంతుష్టచిత్తుడై ఉండినన్నాడు ఋష్యశృంగుడు. ఎప్పుడూ ఆశ్రమం దాటివాడు కాడు.

సదేవ జన్మప్రభృతి
దృష్టపూర్వం తపస్వినా
స్త్రీ వా పుమాన్ వా యువ్వాపి
సత్వం నగర రాష్ట్రజమ్. 9

ఋష్యశృంగుడు పుట్టినది మొదలు అంతవరకూ ఆడ, మగ— అంటే ఏమిటో ఎరగడు. గుర్రాలూ, ఏనుగులూ, కోళ్ళూ, నందులూ మొదలైన జంతువులనుచూసినవాడు కాడు. తాను, తండ్రి, తపస్సు, ఆశ్రమం, అగ్నిహోత్రం, వేదపఠనం— ఇవే అతనికి తెలిసినవి. . .

తతః కదాచి త్తం దేశ
మాజగామ యదృచ్ఛయా
విభాండకసుత స్తత్ర
తాశ్చాపశ్య ద్వరాంగనాః 10

ఆలాటివాడు జనినాడు దైవికంగా ఆ ప్రదేశం దాటి వేళ్ళలున్న చోటికి వచ్చి వాళ్ళను చూశాడు.

తాభిశ్చవేషః ప్రమదా
గాయంత్యో మధుర స్వరం
ఋషిపుత్ర ముపాగమ్య
సర్వా వచన మబ్రువన్ 11

పొలాంగులాటి యవ్వనం, యవ్వనానికి తగిన అందం, అందానికి మెరుగు చెప్పే మేనం— అన్నిటికీ తగిన రీయని కంఠస్వరం— మూర్తీభవించిట్టున్న ఆ నారీ రత్నాలు అందరూ ఋష్యశృంగుని దగ్గరకు వచ్చి ఏకోక్తిగా అన్నారు— ఏమని?

(సశేషం)

కొండపల్లిలో దొంగతనం

విజయవాడ, డిసెంబరు 22 : కొండపల్లి గ్రామంలో గొర్రె నాగేశ్వరరావు ఇంట 19 వ తేదీ ఉదయం దొంగతనం జరిగింది. పదివేల రూపాయల విలువగల బంగారు నగలు ఎత్తుకుపోయారు. దొంగతనం జరిగినపుడు ఇంట ఎవరూలేరు.

పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ ఎం. సీతారామారావు పర్యవేక్షణలో విజయవాడ పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ వి. వి. రంగారావు, కొండపల్లి ఎస్. ఐ. శ్రీ కె. ఎస్. ఎస్. ప్రసాద్ దర్యాప్తు జరిపారు.

విజయవాడ ప్రధాన తపాలా కార్యాలయం సమీపంలో ఆస్తిని విక్రయించడానికి పండ్లు అమ్ముకునే రెడ్డిబోయిన శాయికుమారి (18) షరాబ్ బజారుకు దెదుతుండగా పోలీసులు అరెస్టు చేశారు. మొత్తం ఆస్తి పట్టుకున్నారు. అయిదవ అడిషనల్ జూడిషియల్ ఫస్టు క్లాసు మెజిస్ట్రేట్‌వద్ద హాజరు పరచారు. నేరారోపణ చేశారు.

పార్లమెంటు సభ్యుల ప్రయాణ భత్యం పెంపు

న్యూఢిల్లీ, డిసెంబరు 22 : పార్లమెంటు సభ్యుల ప్రయాణాలకు మైలు లెక్కన ఇచ్చే అలవెన్సులను పెంచడానికి ఉద్దేశించిన బిల్లు నిన్న లోక్‌సభలో ఆమోదింపబడింది. ఇందువల్ల ప్రభుత్వానికి ఏడాదికి దాదాపు ఒకటిన్నర లక్షల రూపాయలు అదనంగా వ్యయమవుతుంది.

పార్లమెంటు సభ్యుల జీతభత్యాల సవరణ బిల్లును ప్రతిపాదించిన సందర్భంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ప్రసంగిస్తూ, ఏడాదిలో సభ్యులకు ఉచిత టెలిఫోను పిలుపులు 10,800 నుంచి 15,000కు పెంచడానికి, వైద్య సదుపాయాలు వృద్ధిపరచడానికి జాయింట్ కమిటీ చేసిన సిఫారసులు ప్రభుత్వం ఆమోదించిందన్నారు.

కమ్యూనిస్టు—మార్క్సిస్టు సభ్యులు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ జ్యోతిర్మయబసు, టి. ఎల్. డి. సభ్యుడు శ్రీ సెజ్వీరా బిల్లును వ్యతిరేకించారు.

దేశం ఆర్థికంగా క్లిష్ట సమస్యలను ఎదుర్కొంటుందగ, కేంద్రప్రభుత్వ సచివాలయం కడువుభత్యం బకాయాలు చెల్లించబడకుండా ఉన్న సమయంలో పార్లమెంటు సభ్యులు ఎక్కువ సదుపాయాలు సంపాదించుకోవటం అనుచితమని వారన్నారు.

పెట్రోలు ధరలు పెరిగి ప్రయాణ వ్యయం హెచ్చినందున అలవెన్సులు పెంచవలసిందేనని చాలామంది కాంగ్రెసు సభ్యులు వక్కాణించారు.

చర్చకు శ్రీ రఘురామయ్య జవాబిస్తూ, ఆర్థిక సర్దాకు ప్రాతినిధ్యం ఉన్న జాయింట్ కమిటీ చేసిన సిఫారసులలో కొన్ని మాత్రమే ఆమోదించబడినట్లు తెలిపారు.

జాయింట్ కమిటీ ఇంకా క్రింది సిఫారసులు కూడా చేసినట్లు ఆయన చెప్పారు: అద్దె లేకుండా "ఎ" టైపు భవంతులు యివ్వాలి.

నియోజకవర్గం భత్యం ఇవ్వాలి.

ఎయిర్‌కండిషన్ మొదటితరగతి ప్రయాణ సదుపాయం సమకూర్చాలి.

కుటుంబసభ్యులకు రైల్వేపాసులు ఇవ్వాలి.

మంత్రి ఇంకా ఏవేవో చదవబోతుంటే కమ్యూనిస్టు సభ్యులు వాటిని పాంతం కడవనివ్వలేదు. వాటిని తాము కోరి ఉండలేదని వారన్నారు.

శ్రీ పి. జి. మవ్లంకర్ (ఇండిపెండెంట్) బిల్లును బలపరిచారు. అయితే అవి పాత సిఫారసులని, వాటికి తాము బద్ధులము కామని ఆయన అన్నారు.

మహేష్

మంగినపూడి బీచ్

ఆర్యా ! మచిలీపట్నానికి సుమారు 10.కి.మీ. దూరంలోనున్న మంగినపూడి బీచ్ అభివృద్ధికి ప్రభుత్వం చేయుచున్న కృషి అభినందించతగినది. తత్ఫలితంగా వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ప్రతిరోజూ ముఖ్యంగా ఆదివారములలో సముద్ర తీరానికి పెద్దసంఖ్యలో వస్తున్నారు. కనుక బందరు నుండి మంగినపూడికి ఆర్. టి. సి. రెగ్యులర్ సర్వీసు ప్రారంభించటం చాలా అవసరం. ఈరోజా ప్రతి ఆదివారం బీచ్‌కి వెళ్లే పర్యాటకుల సౌకర్యార్థం ప్రస్తుతమున్న నిటీ సర్వీసుకు తోడుగా ఒకటి, రెండు ఆర్. టి. సి. స్పెషల్ బస్సులు నడిపించే విషయం పరిశీలించవలసిందిగా అధికారులను కోరుచున్నాను.

టి. యస్. రాంతారావు, 24/533 బుట్టాయిపేట, బందరు.

అతి దారుణం

ఆర్యా ! మానాటి భూములు ఇస్తు మాటికి మారుపాత్రు హెచ్చిస్తూ అకస్మాత్కముగ అర్డినెన్స్‌గానించటం, వాణిజ్యపంటు భూములపై ప్రత్యేకపన్ను విధిస్తూ మరొక అర్డినెన్స్ జారీ చేయటం అతి దారుణం.

ప్రభుత్వం భూమిశిస్తును ఇప్పటికే తీవ్రంగా హెచ్చించటమేగాక గత ఆరేండ్లలో (వైజేజిపెన్సు) సేరులో 18 కోట్ల రూ.లు, మీటాలుదేసి, మరో అయిదేళ్ళు కొనసాగించి 15 కోట్ల రూ.లు వసూలుగావించాలని నిర్ణయించి, పరిలభూమిశిస్తులు రెట్టింపుచేస్తూ అర్డినెన్స్‌లు జారీ చేయటం ఆత్మక్షరం. దీనివలన ముఖ్యంగా నేడు—మధ్య తరగతి రైతాంగం పలు కష్టనష్టములకు గురి కానగలదు.

ఒక వైపు ఎరువుల ధరలు రెట్టింపుకు పైగా హెచ్చింపటం, మరొక వైపు దేనికి సరిగా లభ్యమవ్వని నెంచి, లెవీధాన్యం ధర రైతుకు గిట్టుబాటుకాకుండా నిర్ణయించటం, ఇంకొకవైపు ధాన్యం రవాణాపై ఆంక్షలు విధించి, స్వంత వాడకానికికూడా ధాన్యాన్ని దియ్యంగా మార్చుకొనవలసి రావిస్తూ ఇన్‌స్పెక్టరు పరిపాలన రావాలని నిర్బంధాలు విధించటం, ఇవి చాలవన్నట్లు మరం భూమిశిస్తులు హెచ్చిస్తూ అర్డినెన్సులు జారీ చేయటం అధర్మం— అక్రమం —అన్యాయం — అతిదారుణం.

టి. రామాచార్యులు, బాయింట్ సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ భారతీయ జనసంఘ, తెనాలి.

ప్రభుత్వం శీతకన్ను

ఆర్యా ! పూర్వమునుండి ఒకే కేడరులో వున్న డ్రాయింగు, డ్రిల్లు, క్రాఫ్టు టీచర్ల విషయంలో ప్రభుత్వము వారు సుమారు 10 సం.ల క్రితము డ్రిల్లు, క్రాఫ్టు టీచర్లకు గ్రేడు 1, గ్రేడు 2 లుగా విభజించి నేతనములు నిర్ణయించినారు. సంతోషం. కానీ అదే కేడరులోవున్న డ్రాయింగు టీచర్లకు ఈ రోజు వరకూ గ్రేడు 1, గ్రేడు 2 లుగా విభజించి స్కేల్సు నిర్ణయించలేదు. గత 10 సం.ల నుండి ఉపాధ్యాయ సంఘం (సతినిధుల ద్వారా, ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రభుత్వమువారికి అనేక విన్నపములుచేసి యుంటిమి. ఈ రోజు వరకూ గ్రేడులు నిర్ణయించక ప్రభుత్వమువారు డ్రాయింగు టీచర్లపై శీతకన్ను వేసియున్నారు. గాన ఇకనైనా గ్రేడులు విభజించి, స్కేల్సు నిర్ణయించ వలసినదిగానూ, మరియూ డ్రిల్లు, డ్రాయింగు, క్రాఫ్ట్ టీచర్లకు కూడా సెలక్షను గ్రేడు ఇప్పించవలసినదిగా ప్రభుత్వమువారిని అభ్యర్థిస్తున్నాము.

మానేపల్లి మల్లికార్జునరావు, డ్రాయింగ్ టీచరు, జిల్లా పరిషత్ హైస్కూలు, ధర్మాజిగూడెం. వ. గో. జి.

బ్రా కెట్

ఆర్యా! నేడు ఈ బ్రాకెట్ అనే జాడ్యము పెద్ద పట్టణాలు మొదలుకొని చిన్నగ్రామాల వరకు భయంకరమయిన వ్యాపిని వ్యాపించి కొనిపోయివున్నది. మన ఆంధ్రదేశంలోచిన్న తరగతి కార్మికులే కాక ప్రభుత్వ ఉద్యోగస్తులు కూడా ఈ జాడ్యానికి బానిసలయి పోయివున్నారు. ఈ మోసపు బ్రాకెట్ జాడ్యాన్ని నిర్మూలించి నలిందిగా మన ప్రభుత్వం వారిని ప్రార్థిస్తున్నాను.

సుంకర రామారావు, "పెంజరా పబ్లిక్ కేషన్స్", యలమంచిలి (పోస్టు)

చిత్రసీమ

23-12-1974 సోమవారం

ఆ నం. 1896 పుష్య మాసం 2

★ మేషం:— వృత్తిలో శ్రమ కలుగుతుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ఆరోగ్యం బాగుండదు.

★ వృషభం:— విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించగలదు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి.

★ మిథునం:— స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. దైవకార్యాలు దేవేరతాయి.

★ కర్కాటకం:— వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. బంధుమిత్రులను కలుసుకుంటారు.

★ సింహం:— ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ఆందోళనకు గురి కాగలరు.

★ కన్య:— రావలసిన డబ్బు అందుతుంది. విలాస కాలక్షేపాల్లో పాల్గొంటారు. సాటి వారిలో గౌరవం లభిస్తుంది.

★ తుల:— వ్యాపారంలో సాటివారి పోటీ పెరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు. ప్రయాణాలు వాయిదావేయగలరు.

★ వృశ్చికం:— వ్యాపారంలో సూతనవ కాశాలు లాభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటా

అమ్మకము

దేశ ప్రసిద్ధి గాంచిన ఆటోమోబైల్ డిజైన్లతో మోడల్ 15 12 74 వచ్చివున్నది స్టేషన్ అన్నిసైజులు ఉన్నవి అతి తక్కువ రేట్లలో అన్ని రకములు అమ్మబడును నవరంగ్ ఇండస్ట్రీస్, నవరంగ్ టాకీస్ పక్క, విజయవాడ 2

డ్రైవింగ్

30 రోజులలో అనుభవజ్ఞులగుదురు. విజయవాడ తిరువూరు సెంట్రల్ డ్రైవింగ్ స్కూల్, లైసెన్సు లీసు ఇవ్వబడును పూర్తి వివరాలకు 1 ఎం ఒ ఈ ప్రక్కన అడ్రసుకు వ్రాయండి ఎస్. ఎ. మోటార్ డ్రైవింగ్ స్కూల్, తిలక్ రోడ్, తిరువరి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ - మురుగునీటి పథకము విభాగము

మూసారంబాగ్ ఇంజనీర్ వారి కార్యాలయము, స్పెషల్ డ్రైనేజి సర్కిల్, చీరాల, ప్రకాశంజిల్లా.

టెండరు నోటీసు

నెం 3/74—75/1812M/ తేది 3—12—74

1. ఈ దిగువ సుజతరించిన పనులకు లంప్సమ్ ఫారములలో సీల్డు టెండర్లు 1, 2 మరియు 3వ తరగతుల రిజిస్టర్డు సివిల్ కంట్రాక్టర్ల నుండి, పేర్కొనిన ఫారముల నుండి ఈ దిగువ సంతకమయినదానికి 10—1—1975 సాయంత్రము 3—30 గంటల వరకు తీసుకొని అదేరోజు సాయంత్రము 4 గంటలకు తెరువబడును

పనుల నెం.	పని పేరు	సీల్డు టెండరు ఫారము	డిపాజిట్ మనీ	టెండరు ఫారము వెల	టెండరు నోటీసు వెల
1	గుంటూరు జిల్లా బాపట్ల తాలూకాలో ఈస్టు తుంగభద్ర డ్రైను కి మీ 14 90 నుండి కి మీ. 15 10 (మై 9/2 నుండి మై 9/3 వరకు) అభివృద్ధి పరచుట.	రు. 1485	రు. 990	4 మాసములు	రు 20 85
2	—డిటో — కి మీ. 15 10 నుండి కి మీ 15 40 (మై 9/3 నుండి 9/4+330) వరకు.	1485	990	4 మాసములు	20 85
3	—డిటో — కి మీ. 15 40 నుండి కి మీ 15 60 (మై 9/4+330 నుండి 9/5+330) వరకు.	1230	820	4 మాసములు	20 85
4	—డిటో — కి మీ. 15.60 నుండి కి మీ 15 80 వరకు (మై 9 5+330 నుండి 9/6+330)	1230	820	4 మాసములు	20 85
5	—డిటో — కి మీ 15.80 నుండి కి.మీ 16 10 (మై. 9 6+330 నుండి మై 10 0) వరకు	1260	840	4 మాసములు	20 85
6	—డిటో — కి మీ 16 10 నుండి కి మీ 16 40 వరకు (మై 10/0 నుండి 10/1+330)	1485	990	4 మాసములు	20.85
7	—డిటో — కి మీ 16 40 నుండి కి మీ 16 70 వరకు (మై 10/1+330 నుండి 10/3).	1410	940	4 మాసములు	20 85
8	—డిటో — కి మీ. 16 70 నుండి కి. మీ 17 00 వరకు (మై. 10 3 నుండి 10 4+330)	1110	740	4 మాసములు	20 85
9	—డిటో — కి మీ. 17 00 నుండి కి మీ 17 40 వరకు (మై. 10/4+330 నుండి 10 6+330)	1485	990	4 మాసములు	20 85
	—డిటో — కి మీ 17 40 నుండి కి మీ 17 70 (మై 10 6+330 నుండి 11/0) వరకు.	1260	840	4 మాసములు	20 85
	—డిటో — కి మీ 17 70 నుండి 18 00 (మై 11/0 నుండి 11/1+330) వరకు.	1320	880	4 మాసములు	20 85
2-	—డిటో — కి మీ 18 00 నుండి కి మీ 18 30 (మై. 11/1+330 నుండి 11 3) వరకు.	1380	920	4 మాసములు	20.85
13	—డిటో — కి మీ. 18.30 నుండి కి.మీ 18.60 (మై. 11 3 నుండి 11/4+330) వరకు.	1350	900	4 మాసములు	20.85
14	—డిటో — కి మీ. 18.60 నుండి కి.మీ 18 90 (మై. 11 4+330 నుండి 11 6) వరకు.	1470	980	4 మాసములు	20.85
15	—డిటో — కి మీ 18.90 నుండి 19 20 (మై. 11/6 నుండి 11/7+300 వరకు.)	1485	990	4 మాసములు	20.85
16	—డిటో — కి మీ. 19.20 నుండి 19 50 (మై. 11 7+330 నుండి 12/1) వరకు.	1470	980	4 మాసములు	20.85
17	—డిటో — కి మీ. 19.50 నుండి కి. మీ 19 80 (మై. 12/1 నుండి 12/2+330) వరకు.	1470	980	4 మాసములు	20.85
18	—డిటో — కి మీ. 19.80 నుండి కి మీ 20 20 (మై. 12 2+330 నుండి 12 4+330) వరకు	1500	1000	4 మాసములు	20.85
19	—డిటో — కి మీ. 20.20 నుండి కి మీ 20 60 (మై. 12.4+330 నుండి 12/6+330) వరకు	1500	1000	4 మాసములు	20.85
20	—డిటో — కి మీ. 20.60 నుండి 20 90 (మై. 12/6+300 నుండి 13 0) వరకు.	1320	880	4 మాసములు	20.85
21	—డిటో — కి మీ. 20.90 నుండి కి మీ 21 30 (మై. 13/0 నుండి 13 2) వరకు.	1500	1000	4 మాసములు	20.85

2- టెండరు డాక్యుమెంట్ల కొరకు దరఖాస్తులు ఈ కార్యాలయమునకు 24—12—74 వరకు ఆఫీసు పనిచేయు సమయములో ఉదయం గం. 10.30 నుండి సాయంత్రం 5 00 గం. వరకు చేరవచ్చును. సదరు తేది తరువాత వచ్చు దరఖాస్తులు అంగీకరించబడవు. దరఖాస్తుదారులు సదరు దరఖాస్తులకు వారి రిజిస్ట్రేషన్ నంబరు అయిన విషయము తెలుప వలసి జతపరచవలెను. సరిగాలేని దరఖాస్తులు అంగీకరించబడవు.

3 టెండరు డాక్యుమెంట్ల సూపరింటెండింగ్ ఇంజనీరు, చీరాల వారి కార్యాలయమునందు తేది 1 -1 -1975 నుండి 4 -1 -1975 వరకు ఆఫీసు పనిచేయు దినములలో తరువాత గం. 10.30 నుండి సాయంత్రం 5.00 గం. వరకు అమ్మబడును.

టెండరు డాక్యుమెంట్ల ఇతరు "882 క్యాష్ రెమిటెన్సెస్ పి. డబ్ల్యు. రెమిటెన్సెస్ 111 అదర్ రెమిటెన్సెస్" మరియు క్రెడిట్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు డ్రైనేజి డివిజన్ పొన్నూరు వారి పేర పబ్లిక్ వర్కుల్లో పెట్టి సదరు సలహాదారు టెండరు డాక్యుమెంట్లు [illegible] టెండరు డాక్యుమెంట్ల ధర [illegible] పొందవలెను. సదరు టెండరు డాక్యుమెంట్ల ధర తిరిగి ఇవ్వబడదు. వారు తెలియజేసిన [illegible] ఏ దశలోనైనా టెండరు నోటీసు సవరించుటకు వీరాల స్పెషల్ డ్రైనేజి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు వారు సంపూర్ణ అధికారము కలదు.

6 ఇతర వివరములకు సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయమునందు ఆఫీసు పని చేయు సమయములో తెలిసికొనవచ్చు.

(సం) వి కె రాజు.
సూపరింటెండింగ్ ఇంజనీర,
స్పెషల్ డ్రైనేజి సర్కిల్—చీరాల

చీరాల,
తేది 3 12 -74

DIPR & T 848/74 -

పొన్నూరు వ్యాపారి నుండి స్వాధీనం చేసుకున్న సరుకు విక్రయం : సుప్రీంకోర్టు స్టే

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 : అత్యవసర సరుకుల చట్టం క్రింద పొన్నూరులోని ఒక వ్యాపారి నుండి స్వాధీనం చేసుకున్న లెవీ ధాన్యాలు విక్రయించాలని గుంటూరు జిల్లా కలెక్టరు అధికారి జారీ చేసిన ఉత్తర్వు నెల్లూరు రుంధని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యిచ్చిన తీర్పు అమలు కాకుండా సుప్రీంకోర్టు స్టే మంజూరు చేసింది.

అత్యవసర సరుకుల చట్టం క్రింద గాని లైసెన్సు క్రమబద్ధం ఉత్తర్వు క్రింద గాని స్వాధీనం చేసుకున్న సరుకును అధికారులు విక్రయించటానికి వీలులేదని వ్యాపారి తరపున న్యాయవాది శ్రీ పి. ఎ చౌదరి సుప్రీం కోర్టులో వాదించారు.



భారత్—బంగ్లా వాణిజ్య ఒప్పందంపై న్యూఢిల్లీలో సంతకాలు చేస్తున్న బంగ్లా వాణిజ్య మంత్రి శ్రీ ముస్తక్ అహమ్మద్, భారత వాణిజ్య మంత్రి ప్రొఫెసర్ డి. పి. ఘటోపాధ్యాయ.

భారత్. భూటాన్‌ల మధ్య మైత్రి అభివృద్ధి : భూటాన్ రాజు ఆకాంక్ష

న్యూఢిల్లీ, డిసెంబరు 22 : భారత్‌లో తాను జరిపిన సంభాషణల వల్ల ఉభయ దేశాల మధ్య ఇప్పుడున్న స్నేహసంబంధాలు మరింత పటిష్టం కాగలవని తాను ఆశిస్తున్నానని భూటాన్ రాజు జిగ్మేసింఘీవాంగ్‌చుక్ విన్న చెప్పారు.

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్ గౌరవార్థం తాను చేసిన విందులో భూటాన్ రాజు మాట్లాడుతూ భారతీయ నాయకులతో తాము జరిపిన చర్చలు ఫలప్రదమయినవని ప్రస్తుత క్లిష్ట సమయంలో శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన భారతదేశం పురోగమిస్తున్నదని అన్నారు.

శ్రీ ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్ మాట్లాడుతూ యిప్పుడు తాము జరిపిన సంభాషణలు ఉభయ దేశాలకు ప్రయోజనకరమని అన్నారు.

భూటాన్ రాజు నేడు ఢిల్లీ నుండి బయలుదేరి లండాలు, మధురై, చెంగల్పట్టు, కలకత్తాలను సందర్శించి 28వ తేదీన భూటాన్ తిరిగివెడతారు.

—:o:—

గ్రామీణ ఆసుపత్రులకు మందులు : వడితవేరు సభలో విజ్ఞప్తి

కాకినాడ, డిసెంబరు 22. గ్రామీణవైద్య శాలలకు మందులు సరఫరా చేసే బాధ్యతను సభ్యులు చేపట్టాలని, సమితి, పరిషద్‌లు ఈ కార్యక్రమం చేపట్టే స్థితిలో లేవని రావు పూర్తి గ్రాంటును ప్రభుత్వమే ఇవ్వాలని ఈ రోజు సాయంకాలం ఇక్కడకు 25 మైళ్ళ దూరంలో గల రంగంపేటసంచాయితి సమితిలోని వడితవేరు గ్రామంలో ఉప్పుపాటి బ్రహ్మం గారి స్మారక వైద్య శాలను ప్రారంభిస్తూ తూర్పు గోదావరి జిల్లా పరిషద్ అధ్యక్షులు శ్రీ ఎస్. వి. వి.కె. సత్యనారాయణరావు చెప్పారు.

శ్రీమతి ఉప్పుపాటి వెంకాయమ్మ వితరణను ఆయన కొనియాడారు.

రాజానగరం పంచాయితి అధ్యక్షులు శ్రీ వి. వి. లక్ష్మీపతిరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు డా. ఎ. రెడ్డి పంతులు, టి. రామారావు, పి. తిరుమలరావు ప్రసంగించారు. శ్రీ వై. చక్రధరరావు వందన సమర్పణ గావించారు.

ప్రయివేటు వైద్యుల రిజిస్ట్రేషను సమస్య

రాజమండ్రి, డిసెంబరు 22: ప్రయివేటు వైద్యుల జిల్లాసదస్సుకు శాసనసభ్యుడు శ్రీ వి. చక్రధరరావు అధ్యక్షత వహించారు. 50000 మంది ప్రయివేటు ప్రాక్టీషనరులు ఉన్నారని, వీరికి గుర్తింపు, రిజిస్ట్రేషను సౌకర్యాలు లేవని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజాసేవ చేస్తున్నారని కూడా అన్నారు. రాష్ట్ర సంఘ కార్యదర్శి డా. ఆర్. సం పూర్ణం స్వాగతం చెప్పారు. పది సంవత్సరాల అనుభవం ప్రాతిపదికగా ఆయుర్వేద వైద్యులకు రిజిస్ట్రేషను లభిస్తే, అలోపతిలో ఆ సౌకర్యం లేదన్నారు.

శ్రీ రేమెళ్ళ తిరుపతిరావు, శ్రీ బత్తుల మల్లిఖార్జునరావు ఎం. ఎల్. ఎ. డాక్టర్ (కర్నూల్) పి. ఎస్ రావు ప్రసంగించారు.

వైద్యసేవల అడిషనల్ డైరెక్టర్ రంగనాథం, డా.సుందరశివరావులు కూడా ప్రసంగించారు. జిల్లా కార్యదర్శి శ్రీ డి వి. ఎస్ మూర్తి ఎందన సమర్పణ చేశారు (స్వ వి)

ఉపఖండంలోని దేశాలకు ఆయుధాలు సరఫరా చేయరాదు : షేక్ అబ్దుల్లా సూచన

శ్రీనగర్, డిసెంబరు 22 భారత ఉపఖండంలోని దేశాలకు విదేశాలు ఆయుధాలను సరఫరా చేయరాదని, భారత్, పాక్‌ల మధ్య సామరస్యం సాధనకు ఈ చర్య అవసరమని షేక్ అబ్దుల్లా చెప్పారు

ఉపఖండంలోని దేశాలకు, మధ్యాసియాలోని దేశాలకు అమెరికా, రష్యాలు ఆయుధాలు సరఫరా చేయకపోతే ఈ ప్రాంతంలో యుద్ధాలవని రావని ఆయన అన్నారు.

శ్రీనగర్‌లోని అఖిలభారత యువజన విద్యా సంఘంవారు నిన్న ఏర్పాటు చేసిన ఒక సదస్సులో అబ్దుల్లా మాట్లాడుతూ పై విధంగా చెప్పారు.

ఉపఖండంలోని దేశాల ఆర్థిక వ్యవస్థలు, సంస్కృతి ఒకే విధంగా ఉన్నందువల్ల ఈ దేశాల మధ్య సామరస్యం పెంపొందడం అవసరమని ఈ మూడు దేశాలు భౌగోళికంగా ఒకటేనని ఆయన అన్నారు.

భారత, పాకిస్తాన్‌ల మధ్య సామరస్యం సాధించడానికి గాంధి మహాత్ముని నైతిక స్థాయికి మనం కూడా పెరగాలని, న్యాయం కోసం, ఉన్నత విలువల కోసం ఆ మహనీయుడు ఆత్మార్పణ చేశారని ఆయన పేర్కొన్నారు.

పాకిస్తాన్ పతనావస్థ : కెనడా పత్రిక వివరణ

న్యూఢిల్లీ, డిశంబరు 22 : బంగ్లాదేశ్ విడిపోయిన తర్వాత పాకిస్తాన్ ఆర్థికంగా బాగా దెబ్బతిన్నది. ఇప్పుడు రాజకీయంగా తీవ్రమైన సంక్షోభంలో పడిందని కెనడాపత్రిక 'అటావాజర్నల్' వ్రాస్తున్నది.

ప్రముఖ పాత్రికేయుడు జాన్‌హే ఈ పత్రికలో "పాకిస్తాన్ పతనావస్థ" అనే శీర్షికక్రింద వ్రాసిన వ్యాసంలో పై విధంగా పేర్కొన్నారు.

కెనడా నిర్మించి పెట్టిన అణురియాక్టర్ సహాయంతో భారత్‌వలె తాముకూడా అణు బాంబులు శక్తిని సంపాదించాలని భుట్టో ఇప్పుడు ప్రయత్నిస్తున్నారు.

బలూచిస్తాన్‌లోను, వాయువ్యసరిహద్దు రాష్ట్రంలోను ప్రాతినిధ్యమంత్రివర్గాలను రద్దుచేసి గవర్నర్‌ల్ని నియమించారు.

బంగ్లాదేశ్ 1971 లో విడిపోయినప్పటి నుంచి పాకిస్తాన్‌లో అంతర్యుద్ధంవంటి పరిస్థితులు అభివృద్ధి చెందాయి. వేర్పాటువాదులు సాయుధ తిరుగుబాట్లు జరుపు తున్నారు. నేలాది తిరుగుబాటుదారులు జైళ్ళలోవున్నారు. ఇప్పటికీ దాడులు, దౌర్జన్యాలు జరుగుతునే వున్నాయి.

ఇది గాక 1973 లో వరదలవల్ల పంటలు బాగా దెబ్బతిన్నవి అందువల్ల ఆర్థికరంగం మెరుగుపడగలదన్నభుట్టో ఆశలు నెరవేరలేదు

పాలమూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాజేశ్వరరావు నియామకం

హైదరాబాద్, డిశంబరు 22 . అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ నాయకుడైన శ్రీ రజనీపామీదత్ మృతి పట్ల సి పి ఐ. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు ప్రగాఢ సంతాపం తెలుపుతూ విన్న ఇక్కడ ఒక ప్రకటన చేశారు

తుది క్షణంవరకు శ్రీ పామీదత్ కమ్యూనిస్ట్ ఉద్యమానికి సేవచేశారని, ఆయన చేసిన సిద్ధాంత రచనలు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి మార్గ దర్శకములని ఆయన రచించిన "నేటి భారత దేశం"అనే ప్రఖ్యాత గ్రంథం భారతీయ కమ్యూనిస్టులకు, ఇక్కడి పరిస్థితులనుమార్క్సిజం—లెనినిజందృష్టితో అవగాహన చేసుకుని, సమన్వయ పరుచుకోడానికి ఎంతగానో తోడ్పడిందని శ్రీ రాజేశ్వర రావు అన్నారు.

—:o:—

తూర్పుగోదావరిలో కుటుంబ నియంత్రణ

కాకినాడ, డిసెంబరు 22: తూర్పుగోదావరి జిల్లా కుటుంబ నియంత్రణ సిబ్బంది కృషిని అడిషనల్ డైరెక్టరు డా.సి.వి.రమణి ప్రశంసించారు. 9670 స్టెర్లయిజేషనులు లక్ష్యంకాగా 10296 సాధించారన్నారు.

కుటుంబ నియంత్రణ, వైద్యఅధికారులు, రేడియోమెడికల్ ఆఫీసర్ల సమావేశంలో ఆమె ప్రసంగించారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి పని చేయవలసిందిగా జిల్లా వైద్య అధికారి డా. జి. వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

కుటుంబనియంత్రణ కార్యక్రమాలను అమలు జిల్లా వైద్య అధికారి డా. ఎస్.నాథ కృష్ణమూర్తి సమీక్షించారు.

విశాఖపట్నం జిల్లా ఆరోగ్య వైద్యఅధికారి డా. జి. రామమూర్తి, డా. శ్రీమతి బి. సరోజాబ్బాయిలు ప్రసంగించారు. (స్వ.వి)

రాబీ రేచేసిన ఆరోపణ : యాదవ్ ఖండన

నాగపూర్, డిసెంబరు 22 : బి. ఎల్. డి. నాయకుడు శ్రీ రాబిరే మొన్న రాజ్యసభలో ఆరోపించిన లైసెన్సుల కుంభకోణంలో తమకు ఎటువంటి సంబంధంలేదని గనులు, ఉక్కు శాఖ మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ నిన్న స్పష్టం చేశారు.

శ్రీ రే తమపై ఈ ఆరోపణ చేసినప్పుడు తాము సభలోలేమని శ్రీ యాదవ్ విన్న సాయంత్రం ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

శ్రీ రే ఆరోపించినట్లుగా అక్కోరు చెందిన ఏ పరిశ్రమికవేత్తకు రు. 80 లక్షలుమేరకు తాను దిగుమతి లైసెన్సు ఇవ్వలేదని, అందువల్ల ఆ లైసెన్సు బ్లాక్‌మార్కెట్‌లో విక్రయించబడటం అన్న సమస్య ఉత్పన్నంకాదని ఆయన అన్నారు.

శ్రీ రే రాజ్యసభలోచేసిన ప్రకటన "నిరాధారమైనది, బాధ్యతా రహితమైనది" అని శ్రీ యాదవ్ ప్రకటించారు.

సుమారు మూడు సంవత్సరాల క్రితం ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీమతి సుచేత కృపలాని, అక్కోరు చెందిన ఒక యువ పారిశ్రామికవేత్త లైసెన్సుకోసం పెట్టుకున్న దరఖాస్తు విషయమై తమతో మాట్లాడారు. అధికారులు దరఖాస్తుదారులు [illegible] వస్తున్నారు అని చెప్పారు, అయితే సదరు వర్గని అధికారులు కాము అనేశాంతాయి శ్రీ యాదవ్ చెప్పారు

"ప్రజలకు న్యాయం జరిగేట్లు చూసే హక్కు ప్రజా ప్రతినిధిగా నాకు ఉంది ఎర్యాదులు అందినప్పుడు వాటిని పరిశీలించాలి అంతేకాక ప్రత్యేంచి ఈ కేసులో అప్పుడు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీమతి సుచేత కృపలాని స్వయంగా ఈ ఎర్యాదు చేశారు కాబట్టి, యదార్థ విషయం ఆమెకు తెలిసి ఉండాలి" అని ఆయన వివరించారు

కేంద్రం కొత్త ఆర్థిక విధానాలు

మద్రాసు, డిశంబరు 22 : దేశ ఆర్థిక వ్యవస్థను పొష్టిన పరచడానికి కొన్ని ప్రతిపాదనలు పరిశీలనలో కలవని, ఈ నెలాఖరుకు అవి పూర్తి కాగలవని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. వచ్చే ఏడాదిలో అందుబాటు కాగల వనరులు, సేకరించవలసిన నిధులు, ఇంతవరకు తీసుకున్న చర్యల ఫలితాలు వగైరాలు ప్రస్తుతం సందేహంలో వున్నాయన్నారు.

అన్నింటికంటే ముఖ్యమైన నిధిధరల పెరుగుదలను అరికట్టవలసిన, డబ్బువస్తయిని తగ్గించడంద్వారా త్వరితగతిని దీనిని సాధించవచ్చునన్నారు. పోతే వస్తువులను పెంచడమనేది ఎంతగా త్వరపడినా ఒకటి రెండు సంవత్సరాలు పడుతుందని, ఒక్కసారిగా దానిని సాధించలేమన్నారు. అది కాక ధరలను తగ్గించి అన్న లక్ష్యంతో పనిచేయ్యాలి అన్నారు, పెట్టుబడుల పెరుగుదలను తగ్గించడం సంబంధించి

—:o:—

గుంటూరులో రామకోటి ఉత్సవాలు

గుంటూరు డిసెంబరు 22 స్థానిక రామకోటి క్షేత్రంలో డిశంబరు 30 నుండి జనవరి మూడవ తేదీ వరకు రామకోటి ఉత్సవాలు జరుగుతాయి రాలుగన తేదీలకు భజనలు అన్నదానం వస్త్రదానం జరుగుతుంది

మూడవతరగతి ప్రయాణీకుల దురవస్థ : రైళ్ళలపై లోక్‌సభ ఉపసంఘం తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 22 : మూడవపాయాలు కల్పించడం సాధ్యాసాధ్య వ్యవస్థను తరగతి ప్రయాణికుల విపరీతమైన రద్దీలో, అమానుష పరిస్థితులలో ప్రయాణం చేయు వలసివస్తున్నందుకు లోక్‌సభకు చెందిన రైల్వే కన్వెన్షన్ సంఘం రైల్వే పాలనా వ్యవస్థను నుందలించింది. విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ఎయిర్ కన్డిషన్డ్ కోచీలను ఉప సంహరించే విషయం పరిశీలించవలసిందని సూచించింది.

1971—72 సంవత్సరంలో మొత్తం 125 కోట్ల 21 లక్షల 80 వేలమంది ప్రజలు రైలు ప్రయాణాలు చేయగా (పెద్ద పెద్ద నగరాలనుంచి దూరం ప్రాంతాలకు వెళ్ళేరైలు బండ్ల ప్రయాణికులు కాక) 61 లక్షల 70 వేల మంది మాత్రమే అనగా 5 శాతంమది మాత్రమే ఎయిర్ కన్డిషన్డ్ లేదా మొదటి తరగతిలో ప్రయాణం చేశారని ఆ సంఘం మొన్న లోక్‌సభకు సమర్పించిన తన ఐదవ నివేదికలో తెల్పింది.

"దేశంలో కోట్లాది ప్రజలకు శీఘ్రమైన, సునాయాసమైన రవాణా సదుపాయాలు కల్పించడం తన ప్రధాన కర్తవ్యమని ప్రముఖ ప్రభుత్వ రవాణా సంస్థ అయిన రైల్వేలు భావించాలి. దాని విధానాలు అన్నీ ఇందుకు అనుగుణంగాఉండాలి. ఎంతదూరంప్రయాణం చేసే మూడవ తరగతి ప్రయాణికునకైనా సీటు రైల్వేలు సమకూర్చుకూలనంతకాలం, సమాజంలో సంపన్నవర్గాలవారికోసం ఎయిర్ కన్డిషన్డ్ కోచీల రూపంలో ఇతోధిక సదుపాయాలు కల్పించడం సాధ్యపడదు" అని ఆ నివేదిక వివరించింది.

ప్రయాణికుల రవాణా సదుపాయాల పట్ల తగినంత శ్రద్ధ చూపకపోతున్నందుకు రైల్వే పాలక వ్యవస్థను సంఘం విమర్శించింది.

మొదటి ప్రణాళికాకాలంనుంచి ముందు చూపుతో పథకాలు వేసుకుని ఉంటే ట్రంక్ మార్గాలలోనూ, పెద్ద పెద్ద నగరాలలోనూ ప్రయాణికుల రద్దీ సమస్య ఇంత తీవ్రంగా ఉండేదికాదని సంఘం విశ్వసిస్తోంది.

పరిమితంగా ఉన్న డీసెల్ ఇంజన్లను మరుల కొరత మూలంగా సరుకు రవాణాకు మారుగా, ప్రయాణికుల రవాణాకు వినియోగించడానికి వీలులేకపోయిందనీ, సరుకు రవాణా లాభపాటి అయినదనీ రైల్వేలు చేసిన వాదాన్ని సంఘం తిరస్కరించింది.

బదవ ప్రణాళికాకాలంలో ప్రయాణికుల రవాణా అవసరాలను, సదుపాయాలను సాకల్యంగా పరిశీలించి, పరియైన ప్రాధాన్యాలను నిర్దేశిస్తూ ఇదమిత్థమైన పథకాన్ని ఒకటి సూచించవలసిందని ఈ సంఘం ప్రణాళికా సంఘం తాలూకు పరిశీలక బృందాన్ని కోరింది.

కొంటూ, డిశంబరు 22 : ప్రస్తుత రాజ్యాంగాన్ని రద్దు చేసి కొత్తగా రిపబ్లికన్ రాజ్యాంగాన్ని రూపొందించాలని శ్రీలంకలో ప్రతిపక్షమైన యునైటెడ్ నేషనల్ పార్టీ మహాసభ తీర్మానించింది.

గ్రామోద్యోగుల శ్రీముఖం

విజయవాడ, డిసెంబర్ 22 : గ్రామోద్యోగుల సమస్యల పరిష్కారం వల్ల ప్రభుత్వం అవలంబించుచున్న జాప్యానికి నిరసనగా 1975 జనవరి 7 నుంచి రాష్ట్రవ్యాప్తంగా, గ్రామోద్యోగులు, గ్రామ నౌకరులు, మూకుమ్మడిగా ప్రత్యక్ష చర్య ప్రారంభించాలని నిన్నిక్కడ జరిగిన ఆంధ్ర రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గం వారు నిర్ణయించారు

ఈ సమావేశానికి రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ గోగినేని నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. రాయలసీమ గ్రామోద్యోగుల సంఘ అధ్యక్షులు శ్రీ కె. రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ వై. సంజీవరావు మరినలుగురు ప్రతినిధులు ప్రత్యేకాహ్వానితులుగా యీ సమావేశానికి విచ్చేశారు. ఆంధ్ర రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి, ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా గ్రామోద్యోగుల వతన్‌దారుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ దోణం రాజు సత్యనారాయణ వివిధ ప్రాంతాలలో గ్రామోద్యోగులకు జరుగుచున్న అన్యాయాలను స్థూలంగా వివరించారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రత్యక్ష చర్య తప్ప గత్యంతరంలేదని వివిధ జిల్లాల సభ్యులు సూచించారు. యీ నెల 25వ తేదీలోపున గ్రామోద్యోగుల కోర్కెలు ప్రభుత్వం ఆమోదించని ఎడల 7—1—75 తేదీ నుండి ప్రత్యక్ష చర్య ప్రారంభించాలని, గ్రామోద్యోగులకు గ్రామ నౌకర్లకూ విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

ప్రత్యక్ష చర్య స్వరూప స్వభావాలను నిర్ణయించడానికి ఈ నెల 29న గుంటూరులో రాష్ట్ర సంఘ అత్యవసర సర్వసభ్య సమావేశం జరుపాలని నిర్ణయించారు.

రాయలసీమ ప్రాంతంలో కూడా జనవరి 7వ తేదీ నుండి ప్రత్యక్ష చర్య ప్రారంభించబడునని, రాయలసీమ గ్రామోద్యోగులసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. సంజీవరావుతెలియచేశారు.

సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం. నారాయణరావు తీర్మానాలు ప్రతిపాదించారు.

—:o:—

కుడి, ఎడమల తర్జన భర్జనకు స్వస్తి : దారువా సూచన

న్యూఢిల్లీ, డిశంబరు 22 : పార్టీ రాజకీయాలలో నితవాద, అతివాద విధానాలను ప్రవేశపెట్టడానికి కాంగ్రెసు వాదులు ప్రయత్నిస్తున్నారని, వీటిజోలికిపోకుండా పార్టీని క్రమపంథాలో క్రమశిక్షణతో అభివృద్ధి చేయడం అవసరమని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా ఉద్బోధించారు.

నిన్న ఇక్కడ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీని ఉత్తమ పంథాలో తీర్చిదిద్దడానికి తాను కృషి చేస్తున్నానని చెప్పారు.

రైల్లో లక్ష రూపాయల సొమ్ము లూటీ : నలుగురి హత్య : బందిపోటు దొంగల చర్య

బందా, డిశంబరు 22 : ఢిల్లీ—ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ మీద్న రాత్రి భార్వారీ, షజ్జత్ పూర్‌ల మధ్య వెళుతుండగా, బందిపోటు దొంగలు రైలులో నలుగురు ప్రయాణికులను కత్తితో పొడిచి సుమారు 1 లక్ష రూపాయలు [illegible] దొచుకున్నట్లు [illegible] సమాచారం మరి తెలుస్తున్నది

ఎనుగుమంది బందిపోటు దొంగలు రైలులోని మింట్ పెట్టెలో ఎక్కి ఒక స్టేషనులో ఆపి పారు రైలునుండి క్రిందికి లాగేస్తున్నారు అనేకమంది ప్రయాణికులను కత్తితో పొడుచుకున్నారు

పెట్టెలోని ప్రయాణికులను పూర్తిగా దోచుకున్నాక వారు రైలును షజ్జత్‌పూరు సమీపంలో ఆపి అక్కడ ఏదీఉన్న జీపులో ఎక్కి వెళ్లిపోయారట

ఉక్కుఫ్యాక్టరీ సమస్య : అఖిలపక్ష సమావేశం

విజయవాడ, డిశంబరు 22 : ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై ఈ నెల 28న విజయవాడలో శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి అధ్యక్షతన జరిగే అఖిలపక్ష సమావేశానికి అన్ని కళాశాలల విద్యార్థులు, ఆంధ్ర యువజన సంఘాల విద్యార్థులు హాజరు కావాలని ఆంధ్రసేన ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ వి ఎల్ నరసింహారావు, విద్యార్థినాయకులు శ్రీయుతులు హరిబాబు, వై లక్ష్మీప్రసాద్ సంయుక్త ఎజ్జప్తి ప్రకటన చేశారు ఆంధ్ర వైస్—ఛాన్సలర్‌గా శ్రీ ఎం ఆర్ అప్పారావుగారి నియామకం పట్ల హర్షం కూడా వీరు వెల్లడించారు.

నేలపాడు గ్రామ మంచినీటి చెరువు

[illegible] 22 [illegible] మంత్రి [illegible] పరిశీలించారు [illegible] వారు 200 మంది [illegible] గ్రామ కార్మికులు [illegible] గ్రామంలో 70 ఎకరాలు [illegible] చెరువు [illegible] గ్రామ [illegible] కరణం [illegible] చెరువు [illegible] ప్రారంభించుకున్నారని గ్రామస్థులు [illegible] కూడా [illegible] చేశారు

[illegible] ప్రతినిధివర్గం [illegible] చరిత్ర, గ్రామ [illegible] కరణం [illegible] పట్టాలు [illegible] ఎదురైన [illegible]

[illegible] శ్రీ జాపూరు [illegible] శ్రీ ఎమ్ [illegible] మంత్రి [illegible] ఈ విషయము తీసుకొనిరాగా మంత్రి జిల్లా అధికారులకు అవటకడవలే ఆ పట్టాల [illegible] పేరు గ్రామ ప్రజలకు పారిజనులకు [illegible] సౌకర్యము [illegible] ఆశేషము [illegible] యిచ్చారు (స్వ వి)

రైతుల పర్యటన

బందరు, డిశంబరు 22 అవనిగడ్డ, మొవ్వ పంచాయితీ సమితులలోని రైతులు యిటవల పశిను గోదావరి

శ్రీ పం ా ీ రూపాక్షేశ్వరస్వామి
"ఫలపూజా" మహోత్సవ కార్యక్రమము

తేది 29—12—74 ఆదివారం రాత్రి సున్నపు తీర్థ మందు "శ్రీ స్వామి తెప్పోత్సవము"

తేది 30—12—74 సోమవారం రాత్రి 9—30 గంటలకు శ్రీ భక్తరక్షక కోనంగరామస్వామి సన్నిధియందు "ఫల పూజా మహోత్సవము" అతి వైభవముగా జరుపబడును.

ఈ దినములు యందు శ్రీ స్వామిని విజయనగర సామ్రాజ్య ప్రకాశకులైన శ్రీ కృష్ణదేవరాయంచే కొనబడిన నవరత్న ఖచిత సువర్ణ ముఖ కిరీటమునే అలంకరింపబడును. భక్త సహాయము లెల్లరూ, ఈ పుణ్య క్షేత్రమునకు ఆగమించి, శ్రీ స్వామిని దర్శించి సంపూర్ణానుగ్రహమునకు పాత్రులగుదురని విన్నవింపు

శ్రీ విద్యారణ్య పీఠాధిపతులు, ధర్మకర్తలు, హంపి దేవస్థానములు, హంపి.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, హంపి దేవస్థానములు, హంపి.

హంపి. తేది 15.12.74

రైతుసోదరులకు శుభవార్త

ధర స్వల్పము ఫల మధికము

గోల్డ్ మోర్ బ్రాండ్

అంధ్రా నేచురల్

ఫర్టిలైజర్స్ వారి తయారీ

ఫ్యాక్టరీ: పేరేచర్ల (రైల్వేస్టేషన్)

ప్రత్యేకసిద్ధమైన ఎరువులు. నివిధ లవణములయిన మిశ్రమ ఎరువులలో తయారుచేయబడిన ఆర్గానిక్ నెట్రోజన్, రసాయనిక ఎరువులవలె భూసారమును పీల్చివేయక, భూసారమును పెంపొందించి పంటల అధిక దిగుబడినిచ్చును. ఎరువులకొరకు నిలబూరోజుల్లో రైతులకు యీ గోల్డ్ మోర్ ఎరువు వరప్రసాదము. వరి, చెరకు, ప్రత్తి, మిర్చి, నేరుసెనగ, మొక్కజొన్న అన్ని పైర్లకు వాడితే లాభమును పొందండి. ఒకసారి వాడిన మీకే తెలియును. డీలర్‌షిప్ కావలసినవారు ఆయా ప్రాంతములో డిస్ట్రిబ్యూటర్లను సంప్రదించండి

డిస్ట్రిబ్యూటర్లు :

గుంటూరుజిల్లా: కళ్ళెట్టి కృష్ణమూర్తి, బి.ఎ(లిట్) వాణిజ్య, గుంటూరు-3

కర్నూలుజిల్లా: మారేమళ్ల సూర్యప్రకాశరావు, లాలాపేట, గుంటూరు-3

ఉభయగోదావరి, కృష్ణాజిల్లా: చింతం వెంకట జనార్దనరావు, యేలూరుబజారు గుంటూరు-3. ఆఫీసు: క్లాత్ బజారు, గుంటూరు-3

వైద్య నిపుణులరాక!

చర్మ వ్యాధులు, ఆస్తమా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధ వైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు (ఆర్. ఎం. పి.) (ఇండి) (ఎమ్. ఎం. పి.) క్రింది కేంద్రములకు ప్రతి నెలా వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చలు, మేహమచ్చలు, నవమేహం, ఆస్తమా, దగ్గు, రొమ్ముపడిశం, నరముల బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖంలేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకోండి.

సంప్రదించు వేళలు: ఉ. 8 నుండి 12, సా. 2 నుండి 4 వరకు
సంప్రదించుటకు ఫీజు రు. 3—00.

23	డిశంబర్ విజయవాడ	— హోటల్ కేప్, సామారంగంచౌక్.
24	గుంటూరు	— ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్‌రోడ్.
25	బాపట్ల	— ఉడిపి లాడ్జి.
26	ఒంగోలు	— హోటల్ అభిలాష్, మెయిన్‌రోడ్.
27	నెల్లూరు	— శ్రీకోమల లాడ్జి, జె. జి. పేటి.
28	తిరుపతి	— హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్ సమీపం.
29	చిత్తూరు	— ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హైరోడ్.

KARTHIKEYA VAIDYASALAI, PALANI-624601(Tamilnadu.)

విశాఖజిల్లా కాంగ్రెసు కార్యకర్తల దీక్షాకంకణం

విశాఖపట్నం, డిశంబరు 22 : విశాఖ జిల్లా కాంగ్రెసు ఆధ్వర్యంలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరిగింది. శ్రీ పి. వి. కృష్ణమూర్తిరాజు అధ్యక్షత వహించారు. మంత్రులు శ్రీ ఆనెం వెంకటరెడ్డి, శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు కూడా పాల్గొనారు. శ్రీ రాజా సాగి సీతారామరాజు, శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ, శ్రీ త్రిపురాన రాఘవదాసు ప్రసంగించారు.

నిరుద్యోగం, లధిక ధరలు, అవినీతి నిర్మూలనకు కృషి చేయాలని తీర్మానించారు.

జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. శాస్త్రి వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

మంగళగిరి సమితి బడ్జెట్ ఆమోదం

మంగళగిరి, డిశంబరు 22 : మంగళగిరి సమితి సర్వసభ్య సమావేశం శ్రీ గుజ్జుల నంగారెడ్డి అధ్యక్షతన యిటీవల జరిగింది. 1974—75 సవరించిన బడ్జెట్‌ను 1975—76 బడ్జెట్ అంచనాలను బి. డి. ఒ. శ్రీ జొన్నాదుల కోటేశ్వరరావు సమర్పించారు. ప్రాథమిక నిర్వహణ రూ. 11,60,000 ప్రజలోద్యోగం వైద్యంకు రు. 80,300 వెచ్చించనున్నారు. బడ్జెట్ అంచనాలను ఆమోదించారు. స్కూలులు ట్యూబులు ఫ్యాక్టరీని మంగళగిరి వద్ద ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. భూమితనఖా బ్యాంకు ఏర్పాటు చేయాలన్నారు.

ఢిల్లీలో అంతర్జాతీయ చలనచిత్రోత్సవం : 30 వ తేదీన ప్రారంభం

న్యూఢిల్లీ, డిశంబరు 22 : ఢిల్లీలో ఈ నెల 30 వ తేదీ నుంచి ఆయిదవ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ప్రారంభమవుతుంది.

46 దేశాలకు చెందిన 100 చిత్రాలు ఈ ఉత్సవంలో ప్రదర్శించబడుతాయి.

24 కథా చిత్రాలు, దాదాపు అదే సంఖ్యలో తక్కువనిడివిగల చిత్రాలు పోటీలరోపాల్గొంటాయి. ప్రథమంగా ఎన్నికైన చిత్రానికి "బంగారు నెమలి" బహూకరించబడు తుంది.

మిగతా చిత్రాలు పోటీలో లేకపోయినా మామూలుగా ప్రదర్శించబడతాయి.

ఈ ఉత్సవం 15 రోజులపాటు జరుగుతుందని, రేడియో సమాచార శాఖామంత్రి శ్రీ వి. కె. గుజ్రాల్ నిన్న పత్రికా గోష్ఠిలో చెప్పారు. ఈ ఉత్సవాలను రెండేళ్ళకొకసారి జరుపదలిచామని, నిబంధ దేశాలకు సంబంధించిన చలన చిత్రోత్సవాలను విడిగా ఏర్పాటు చేయదలిచామని ఆయన తెలిపారు.

న్యాయ నిర్ణేతల సంఘానికి ప్రముఖ దర్శక, నిర్మాత శ్రీ సత్యజిత్‌రాయ్ అధ్యక్షుడు. ఈ సంఘంలో పదిమంది సభ్యులు వుంటారు.

ఒక విలేఖరి ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఈ ఉత్సవంలో పాల్గొనడానికి చిత్రాలను సంపవలసిందిగా పాకిస్తాన్‌కు కూడా ఆహ్వానం పంపామని ఇంతవరకు సమాధానం రాలేదని చెప్పారు. ఈ ఉత్సవం నిర్వహణకు రు. 8 లక్షలు కేటాయించామన్నారు.

పాటలో పాల్గొనడానికి ముజదేశం తరపున "కాదు"అనే ఒక (కన్నడం) చిత్రాన్ని మాత్రమే ఎంపిక చేశామని శ్రీ గుజ్రాల్ తెలియజేశారు.

హెడ్మాష్టర్ల ఎకౌంట్ టెస్ట్

బందరు, డిసెంబరు 22: వచ్చే ఫిబ్రవరి, మార్చి నెలలలో జరిగే సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఎకవుంట్ టెస్టుకు ఈ నెల 31వ తేదీరోగా ఫీజును చెల్లించవలసి ఉన్నదని జిల్లా తాత్కాలిక విద్యాశాఖాధికారి శ్రీ టి. కోటీశ్వరరావు తెలియజేస్తున్నారు. హైదరాబాదులోని ప్రభుత్వ పరీక్షల కమీషనర్‌కు దరఖాస్తులను జనవరి 16 లోగా పంపాలి. ఈ దరఖాస్తుఫారాలను కూడా కమీషనర్ కార్యాలయంనుంచి పొందవచ్చు

ఖమ్మం జిల్లా లారీ యజమానుల సంఘం

ఖమ్మం, డిశంబరు 22 : ఖమ్మంజిల్లా లారీ యజమానుల సంఘం వార్షికోత్సవం ఇటీవల ఇక్కడ జరిగింది. శ్రీ వెన్నబొటి శేషగిరిరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు యెమ్మాని రామచంద్రరావు, వేములపల్లి నాగభూషణం, కోటయ్య, కంచర్ల దేశపతిరావు, కటకం గురునాథం ప్రభృతులు మాట్లాడారు. శ్రీ గురునాథంవందనసమర్పణచేశారు.

ఈ దిగువ కార్యవర్గం ఎన్నికైంది: అధ్యక్షులు శ్రీ కటకం గురునాథం, ఉపాధ్యక్షులు శ్రీ కొట్టు ఆంజనేయులు, కార్యదర్శి శ్రీ కటకం వెంకటనారాయణ, సహాయ కార్యదర్శి శ్రీ మండా రామకృష్ణరావు, కోశాధికారి శ్రీ మాదినేని చినకొండయ్య.

జిల్లా పౌరసంబంధాల అధికారి పదవులు

సూళ్ళూరుపేట, డిశంబరు 22 : రాష్ట్రములో ఖాళీగా ఉన్న 14 జిల్లా పబ్లిక్ రిలేషన్స్ అధికారి పదవులను భర్తీ చేస్తున్నారని బి. ఎ. పి. ఆర్. ఒ. ఆఫ్ తాలూకా స్థాయిలో గాని బ్లాకు స్థాయిలో గాని ఉంచే విషయమై నిర్ణయం త్వరలో తీసుకుంటారని సమాచార శాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి కోట వద్ద చెప్పారు.

డూకా, డిశంబరు 22 : ఇక్కడి టోంగి పారిశ్రామిక ప్రాంతంలోని ఒక జనవనార మిల్లులో నిన్న అగ్నిప్రమాదం సంభవించి 5 లక్షల స్టెర్లింగ్ పౌండ్ల విలువగల సరుకు దగ్ధమైంది.

పి. సి. సి. నాయకత్వం మార్పుకోసం విజ్ఞప్తి

బందరు, డిసెంబరు 22: శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ నాయకత్వంలో ఉన్న పి. సి. సి. వల్ల రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ దెబ్బతినే ప్రమాదం ఏర్పడ గల పరిస్థితి రోజురోజుకు బలపడుతున్నందున పి. సి. సి. నాయకత్వం వెంటనే మార్పు చేయాలని ఈమార్పు జరిగిన తరువాతనే నాగార్జునసాగర్‌లో కాంగ్రెసు శిక్షణ శిబిరం నిర్వహించాలని అంతవరకు ఈ శిబిరి నిర్వహణ వాయిదా వేయాలని కృష్ణా జిల్లా యువజన కాంగ్రెసు కార్యవర్గం నేడు తీర్మానించింది.

జిల్లా కాంగ్రెసు భవనంలో సంకరమురళీ ధరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది.

ప్రస్తుత పి. సి. సి. నాయకత్వం కావాలని అసలైన కాంగ్రెసు వాదులను శక్తివంతమైన యువజన కాంగ్రెసు దూరంచేసి రాష్ట్రంలోని ప్రజలలో ఇందిరాగాంధి ప్రజోపయోగకరమైన విధానాలను గురించి సరైన ప్రచారం జరుపకుండా పరోక్షంగా దూరం చేస్తున్నారని సమావేశం విచారం వ్యక్తం చేసింది.

1973 నుండి రాష్ట్రంలోని యువజన కాంగ్రెస్ సంఘాలను రద్దు చేయించేందుకు పి. సి. సి. అధ్యక్షుడు చేసిన ప్రయత్నాలు అఖిలభారత యువజన కాంగ్రెసు కార్యదర్శి లోపేచేయడం జరిగిందని యువజన కాంగ్రెసు సంఘం తమకు అనుకూలంగా ఉండదనే భయం పి. సి. సి. కి ఏర్పడిందని రాజకీయ సమీక్షలో మురళీధర్ పేర్కొన్నారు.

జనవరి నెలాఖరున జిల్లాస్థాయిలో యువజన కాంగ్రెసు రాజకీయ శిక్షణ శిబిరం మాజీ పీడులో నిర్వహించేందుకు నిర్ణయించారు.

భూమిఇస్తు విధిస్తూ అర్డినెన్సులను చేయడం దురదృష్టకరమని ఇది చిన్న రైతులకు తీరని భారమే అవుతుందని పథకంలో నీరు, ఎరువులు సరఫరా చేయకుండా లెవీ వసూలు చేసే హక్కు ప్రభుత్వానికి ఎక్కడ ఉందని ప్రశ్నిస్తూ 5 ఎకరాలలోపు వారిని లెవీ నుండి, శిస్తు అర్డినెన్స్ నుండి మినహాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

భూమిలేని పేదలకు ఎందుకు పనికిరాని భూములు పంచుతున్నారని ఈ వర్గాలకు ఇచ్చే గృహవసతి విస్తీర్ణం పెంచాలని హరిజనులకు గ్రామానికి దూరంగా కాకుండా సన్నలు ఉన్న ప్రాంతంలోనే గృహ నిర్మాణం చేయాలని కోరారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం వెంటనే ప్రారంభించి అంధ్రలో ● ంతిని తొంగించాలని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్య ఎత్తిడి తేవాలని లేనిచో ఆంధ్రలో ఏర్పడిన అశాంతిని వక్రరూపంలో ప్రతిపక్షాలు ఉపయోగించుకుంటాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. నిజయువత ధర్మకేంద్రాన్ని శ్రీశైలం విద్యుత్ ప్రాజెక్టుకు లింకు పెట్టకుండా వెంటనే ప్రారంభించాలని దీనిపై కేంద్రంపై వత్తిడి తేవాలని రాష్ట్ర మంత్రులను, పార్లమెంటు సభ్యులను గట్టిగా కృషి చేయాలని కడపకొండ్ల శివరామారావు ప్రతిపాదన తీర్మానం ఆమోదించారు. శ్రీ కంచర్లకోట వెంకటరామారావు శ్రీ బి. హనుమంతరావు ప్రభృతులు ప్రసంగించారు. (స్వ. వి)

సుందరయ్య విమర్శ

(1వ పేజీ తరువాయి)

టాలపై కొనసాగుతున్న దమనకాండ గురించి పల్లెత్తు మాట అనకుండా ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని బ్రెజ్నేవ్ భజనాజనతా పొగడటం సముచితం కాదని ఆయన విమర్శించారు.

భారత ప్రభుత్వం పెట్టుబడిదారీ వ్యవస్థను కాపాడటానికే నిశ్చయించుకున్నదని, అందువల్లనే ఆర్థిక రంగంలో స్వావలంబనాన్ని సాధించలేక ఇతర దేశాల సహాయం పైన అధికాధికంగా ఆధారపడుతున్నదని ఆయన అన్నారు.

ఆనీతికి వ్యతిరేకంగా మేము శ్రీ జయప్రకాశ్ నారాయణ జరుపుతున్న ఉద్యమంలోని మంచిని తీసుకుని, ఆ మేరకు దాన్ని బలపరచడం తమ పార్టీ కార్యక్రమం అని ఇంత మాత్రానికి తమ పార్టీని విధ్వంసకర పార్టీగా సి. పి. ఐ. ప్రచారం చేస్తుంటే, దాన్ని అందుకు సమర్థించడం సముచితంగా లేదని సుందరయ్య పేర్కొన్నారు.

అనేకానేక సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటిస్తున్న రష్యాను, అక్కడ కొనసాగుతున్న అభివృద్ధిని తాము అర్థం అయినా చేసుకోలేదు, అంటే బుద్ధిపూర్వకంగా ఇందాకటివిధంగా తమ పార్టీ పై దుష్ప్రచారం చేయవచ్చని మాత్రమే తాము కొనసాగిస్తున్నారు అన్నారు.

రష్యా మిలటరీ సామర్థ్యం నిన్న, చైనా అతివాద వైఖరి మార్పు ఇంకా ప్రభుత్వ మ్యూనిస్టు ఉద్యమం దెబ్బతిన్నదని, భారతదేశంలో పార్టీ విధానం సి. పి. ఐ. కొనసాగిస్తూ రష్యా మార్గం సరైనదని తెలిపారు.

రష్యా [illegible] ప్రభుత్వాలు [illegible] ప్రజా ఉద్యమాలను [illegible] ప్రోత్సహిస్తున్నాయి.

మేము దేశంలో ప్రజాస్వామ్యం పై ఒకవైపు జరుగుతున్న దాడులతో సి. పి. ఐ. కూడా ఇతర వామపక్ష, ప్రజాతంత్ర శక్తులతో జతకూడి ఏర్పాటు కావడానికి తమ పార్టీ కృషి చేస్తుందని సుందరయ్య చెప్పారు.

ఆ అర్థాత శ్రీ నారాయణ ఉపన్యాసాన్ని, శ్రీ చౌటూరు హనుమంతరావు ప్రసంగించారు.

"ఆధునిక యువతులు తెలివైనవారు"

(వారు బ్రూ వాడుతున్నారు)

నా కొడలు పద్మ దాదాపు రు. 4.00కి 30 కప్పులనైగా స్ట్రాంగ్ కాఫీ వస్తుందని చెప్పినప్పుడు నాకు చాలా ఆశ్చర్యం కలిగింది.

మామూలు కాఫీ కంటే కప్పుకి కప్పు బ్రూ ధర ఎక్కువేమీ కాదు

తరతరాలుగా మేము మామూలు కాఫీ పొడిని వాడుతున్నాము.

మేము త్రాగే ఇన్‌స్టాంట్ కాఫీ బ్రూ మాత్రమే. ఎందుకంటే బ్రూ రుచి మంచి కాఫీ రుచి. బ్రూ స్ట్రాంగ్ అయినది, చిక్కనయినది. కమ్మని రుచి గలది.

అయితే, నన్ను నిజంగా ఆశ్చర్య పరచినది దాని సరసమైన ధర.

త్వరగా మీ ఒక కప్పు కాఫీ కావాలనుకున్నప్పుడు బ్రూ ఎంతో సౌకర్యం అయినది. చల్లని డికాక్షన్‌ని తిరిగి వేడి చెయ్యనక్కర లేదు. వృథా అసలే లేదు.

ఆధునిక యువతులు తెలివైనవారు, మా పద్మ కూడా చాలా తెలివైనదే.

బ్రూ రుచి మంచి కాఫీ రుచి

OBM-3976C/1 TEL.

ఎంతో బలిష్ఠమైనది, అతివేగమైనది- హెర్క్యులిస్ సైకిల్.

సందేహంలేదు. అధికమైన బరువులని సునాయాసంగా మోయగలిగాలనే ఉద్దేశంతోనే మేము హెర్క్యులిస్ సైకిలును ఎంతో బలిష్ఠంగా నిర్మించాము. చూశారా? దాని ఫ్రేము మిక్కిలి దృఢమైన ఉక్కు గొట్టాలతో చేయబడింది. వీలింగ్ మరియు సైకిలు చెయిను తేలికగా త్రొక్కడానికి అనువుగా పెంపర్డ్ స్టీలుతో చేయబడ్డాయి. టైరులకు నంబి పట్టుకోసమూ, సులభంగా బ్రేకు వెయ్యడానికి వీలుగానూ హాండిల్ బార్ అందంగా తీర్చిదిద్దబడింది.

హెర్క్యులిస్‌లో ప్రతి ఒక్క భాగమూ విజ్ఞాన శాస్త్రీయ డిజైను చేయబడింది. అందువల్ల సునాయాసంగా త్రొక్కవచ్చు.



టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా
అంబత్తూరు, మద్రాసు 600053

హెర్క్యులిస్

- ప్రపంచంలోకెల్లా అతి బలిష్ఠమైన సైకిల్.



అంగీకారము పొందిన మా వంపకీదారుల వద్ద కింద ముద్రగల మూటలనే కొనండి.

డిస్ట్రిబ్యూటర్లు

అమెజాన్ ఏజన్సీస్ (ప్రై) లిమిటెడ్

15, ఎవెన్యూ రోడ్ మద్రాసు-600 034

మా డిస్ట్రిబ్యూటర్లు

1. శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు
గొంతాబత్తుల మూర్తి, బ్రిటిషింగుపురం (పయా) ఆసిదాలపేట, శ్రీకాకుళం.

2. కృష్ణాజిల్లా
విజయరాగ్ ఏజన్సీస్, బిందలయం పిపి, ఉయ్యూరు, కృష్ణాజిల్లా.

3 గుంటూరు, ప్రకాశం జిల్లాలకు
స్టాండర్డు సేల్స్ సర్వీసు, 5వ లైను, బ్రాడిపేట, గుంటూరు—2.

4. తూర్పు గోదావరి జిల్లా
శ్రీ దేవి అగ్రో ఏజన్సీస్, 6-6-1 స్టేషన్‌పేట, రాజమండ్రి—533002. తూర్పు గోదావరి జిల్లా.

5. పశ్చిమ గోదావరి జిల్లా
ది మెట్రో ఫర్టిలైజర్ కాంట్రాక్టర్, 8—1—28, సుభాష్‌చంద్రబోస్‌రోడ్, ఎలూరు, పశ్చిమ గోదావరి జిల్లా

6. నెల్లూరు (ఉత్తరం)
కవితా ఏజన్సీస్, 7/39, గోపురంవీధి, రంగనాయకులపేట, నెల్లూరు

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.